తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 268 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 7 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


# పార్లమెంట్ ఎన్నికల వరకు
# పీసీసీ చీఫ్ రేవంతే..!



## అప్పడే మార్చే ఆలోచన లేని కాంగ్రెస్

## ఎన్నికల్లో ఎక్కువ ఎంపి సీట్లు సాధించడమే లక్ష్యం

తెలంగాణ బ్యూరో, జనవరి 06 (తీన్మార్ న్యూస్): పిసిసి అధ్యక్షపదవి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడే తొందరపాటు నిర్ణయం తీసుకునే అవకావం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగిస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చిన రేవంత్ రెడ్డిని ఈ ఎన్నికల వరకు కొనసాగించే అవకాశాలే

మిగతా 2 లో




# 'ఎస్మా' చట్టం అంటే ఏమిటి..?

ఎస్మా అస్త్రాన్ని ప్రయోగిస్తే ఏమవుతుంది

ఎస్మాను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుంది



న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు

.. వివరాలు 2లో

# ముగిసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

చివరి రోజు సందర్భంగా పెద్ద ఎత్తున దరఖాస్తుల వెల్లువ

రాష్ట్ర వ్యాప్తంగా కోటి 30 లక్షల అప్లికేషన్లు వచ్చినట్లు అంచనా

నేటినుండి ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో స్వీకరించనున్న అప్లికేషన్లను



.. వివరాలు 2లో



## ధరణిని కొనసాగిస్తారా లేక రద్దు చేస్తారా

### వివరాలు తెలపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): భూముల రికార్డుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడ్డారు. పోర్టల్ సరిగలేకపోవడంతో పాటు కలెక్టర్ స్థాయి వారికే సమస్యల పరిష్కారానికి అవకాశం ఇవ్వడంతో చాలా రైతులు ఇబ్బందులు

మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన షర్మిల

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసిన షర్మిల తన తనయుడు రాజారెడ్డి ఎంగేజ్మెంట్, వివాహానికి ఆహ్వానించారు. ఈ మే-రకు ఆమె పెళ్లి పత్రికను

మిగతా 2 లో



## చలాన్ల రాయితీపై భారీ స్పందన



2లో..

11 రోజుల్లో రూ.66.77 కోట్ల చెల్లింపులు

జనవరి 10 వరకు ఉండనున్న రాయితీ అవకాశం

## హైదరాబాద్‌లో ఫార్ములా రేసింగ్ రద్దు

ప్రకటన చేసిన ఎఫ్ఐఏ నిర్వహణ సంస్థ

రేస్ రద్దుపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం




2 లో..

## దళితబంధును కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు

గృహలక్ష్మీ రద్దుతో లక్షలాది మంది రోడ్డున పడతారు

ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



2 లో..

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ఏడుగురికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

ఆదేశాలు జారీ చేసిన నాంపల్లి కోర్టు



2 లో..

# 'ఎస్మా' చట్టం అంటే ఏమిటి..?




(తీన్మార్ న్యూస్ ఫాక్ట్స్ ఇన్ యాక్ట్స్) భారీ సమ్మె పిలుపులు వినబడే ప్రతిసారీ వినిపించే మాట ఎస్మా. ప్రజలకు అందించవలసిన సేవలను అందించకుండా ప్రజల దైనందిన జీవనాన్ని ఇబ్బంది కలిగించినప్పుడు ఎస్మా ప్రయోగిస్తారని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు పేర్కొన్నారు. ఎస్మా అనేది ఎసెన్సియల్ సర్వీసెస్ మెయిన్‌టీనెన్స్ యాక్ట్‌కు సంక్షిప్త రూపం. ఇది సమ్మెలు, హర్తాళ్లు వంటి సందర్భాల్లో ప్రజల దైనందిన జీవనానికి ఇబ్బంది కలగకుండా కొన్ని రకాల అత్యవసర సేవల నిర్వహణ అవిచ్ఛిన్నంగా కొనసాగేలా చూసేందుకు 1981లో రూపొందించిన చట్టమిది. అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు తమ విధులకు హాజరు కాకుండా ఆయా సేవలకు విఘాతం కలిగేలా సమ్మెలోకి దిగితే జనజీవనానికి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రభుత్వానికి ఈ చట్టాన్ని ప్రయోగించే అధికారం ఉంటుంది.

**ఎస్మా చట్టం ఎప్పుడు.. ఎందుకు వచ్చింది**

1980లలో కార్మిక సంఘాల నిరసనలతో దేశం అట్టుడికి పోయింది. ముఖ్యంగా కార్మిక చట్టాల్లో కొన్ని మార్పులు తేవాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఉద్ధృత స్థాయిలో ఉద్యమించాయి. 1981లో కార్మిక సంఘాలు పార్లమెంట్ ముందు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. దేశవ్యాప్తంగా పరిశ్రమలన్నింటా పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మె కూడా చేయాలని పిలుపునిచ్చారు. క్రమంగా ఈ ఉద్యమం తీవ్రరూపం దాలుస్తున్నట్టు గుర్తించిన ప్రభుత్వం తొలుత 12 పరిశ్రమల్లో సమ్మెను నిషేధిస్తూ ఎస్మా ఆర్డినెన్స్‌ని తీసుకొచ్చింది. ఆ తర్వాత ఈ ఆర్డినెన్స్ స్థానంలో ఎస్మా చట్టం తీసుకొచ్చింది.

**ఈ చట్టం ప్రకారం అత్యవసర సేవలంటే ఏంటి**

ప్రజల దైనందిన జీవితానికి అత్యవసరమని ప్రభుత్వం భావించిన ఏ సేవ అయినా అత్యవసర సేవగా పరిగణించి, ఆయా సేవలకు సంబంధించి ఎస్మా వర్తిస్తుందని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయవచ్చు. ప్రధానంగా నీటి సరఫరా, ఆసుపత్రులు, పారిశుద్ధ్యం, రవాణా, తంతి తపాలాలతో పాటు పెట్రోలు, బొగ్గు, విద్యుత్, ఉక్కు, ఎరువుల వంటి వనరుల ఉత్పత్తి రవాణా పంపిణీ సేవలన్నింటికీ దీన్ని వర్తింపజేయవచ్చు. అలాగే, బ్యాంకింగ్, ఆహార ధాన్యాలు, ఆహార పదార్థాల పంపిణీ వంటి వాటన్నింటికీ దీన్ని వర్తింపజేయొచ్చు. ఈ చట్టం ప్రకారం సమ్మెను నిషేధిస్తున్నట్టు ఒకసారి ఉత్తర్వులు జారీ అయితే ఇక ఆయా రంగాల్లో సేవలందించేవారు సమ్మె చేయడమనేది చట్టవిరుద్ధ కార్యకలాపమవుతుంది. ఒకవేళ వారి సేవలు అత్యవసరమైనవైతే, అదనపు సమయం పని చేయడానికి తిరస్కరించే అధికారం కూడా వారికి ఉండదు.

**ఎస్మాను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుంది**

ఎస్మా నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగినట్లు ఎవరిపైనైనా బలమైన అనుమానం ఉంటే నేరశిక్షాస్మృతి(సీపీసీ)తో సంబంధం లేకుండానే పోలీసు అధికారులు వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు. ఎస్మా నిబంధనలకు విరుద్ధంగా సమ్మె ప్రారంభించే, పాటించే ఉద్యోగులను డిస్మిస్ చేయడంతో సహా వివిధ రకాల క్రమశిక్షణా చర్యలూ చేపట్టవచ్చు. సమ్మెలో పాల్గొంటున్నవారికి, వారిని ప్రోత్సహిస్తున్న వారికి కూడా జైలు శిక్ష, జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. ఈ చట్టం ప్రకారం సమ్మెకు ఆర్థిక సహకారం అందించేవారూ శిక్షార్హులే!

**గతంలో ఎస్మా ప్రయోగించిన సందర్భాలేవైనా ఉన్నాయా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మెలపై ఎస్మా ప్రయోగించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. 2003లో తమిళనాడు ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చినప్పుడు జయలలిత ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది. దాదాపు 1,70,000 మందిని విధుల్లోంచి తొలగించారు. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత గానీ వారంతా తిరిగి విధుల్లో చేరలేకపోయారు. సమ్మె కట్టిన వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిపై ఉమ్మడి ఏపీ సహా దేశవ్యాప్తంగా చాలా చోట్ల ఎస్మా ప్రయోగించారు. 2006లో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా విమానాశ్రయ సిబ్బంది సమ్మెకు దిగినప్పుడు, 2009లో ట్రక్కు రవాణాదారులు సమ్మె చేసినప్పుడు, 2009లో చమురు, గ్యాస్ సిబ్బంది సమ్మె చేసినప్పుడు.ఇలా పలు సందర్భాల్లో ఎస్మా ప్రయోగించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సమ్మె చేస్తున్న అంగన్ వాడీలపై జగన్ సర్కారు ఉక్కుపాదం మోపింది. ఎస్మా చట్టం ప్రయోగించింది. అంగన్ వాడీలను ఎమర్జెన్సీ సర్వీసులలోకి చేర్చి, ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలు నిషేధమంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు శనివారం జీవో నెం.2 విడుదల చేసింది.

## హైదరాబాద్ లో ఫార్ములా రేసింగ్ రద్దు

తెలంగాణ బ్యూరో, జనవరి 06 (తీన్మార్ న్యూస్): దేశంలో తొలిసారిగా గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ జరిగిన విషయం తెలిసిందే. హుస్సేన్ సాగర్ తీరం వెంబడి రేసింగ్ కార్లు ఈ కార్ రేసింగ్ ఛాంపియన్షిప్ లో పరుగులు పెట్టాయి. ఇంటర్నేషనల్ ఫార్ములా రేసింగ్ ఛాంపియన్షిప్ ని చూడడానికి హైదరాబాద్ నగరానికి పలువురు వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు క్యూ కట్టారు. అయితే ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 10న హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ జరగాల్సి ఉంది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పందించకపోవడంతో ఫార్ములా ఈ రేస్ ను రద్దు చేస్తున్నట్టు ఎఫ్ ఐ ఏ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ హోస్ట్ సిటీ ఒప్పందాన్ని నెరవేర్చకూడదనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉటంకిస్తూ వారు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి నెలలో ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించబోమని నిర్వాహకులు ప్రకటించారు. ప్రభుత్వం తమతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నట్లు పేర్కొన్న నిర్వాహకులు తమతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. హోస్ట్ సిటీ అగ్రిమెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదిలా ఉంటే హైదరాబాద్లో ఫార్ములా ఈ రేస్ రద్దు చేయడం పైన కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయం అని, ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను ఇది దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఇటువంటి ఈవెంట్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెంచుతాయని, ఇలాంటి ఈవెంట్లు జరగకుండా అడ్డుకోవడం దారుణం అన్నారు. ఇప్పటివరకు ఈ రేసింగ్ పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలామంది ఈ రేసింగ్ చూడడానికి ఆసక్తి చూపారని, ఈ ఫిబ్రవరిలో జరగాల్సిన ఈ రేసింగ్ పై తెలంగాణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సమయంలో దీనిని రద్దు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. భారతదేశానికి మొట్టమొదటిసారిగా ఫార్ములా ఈ ప్రిక్స్ ను తీసుకురావడానికి తాము చాలా కృషి చేశామని, సమయాన్ని వెచ్చించామని కేటీఆర్ పేర్కొన్నారు.

## దళితబంధును కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు

తెలంగాణ బ్యూరో, జనవరి 06 (తీన్మార్ న్యూస్): హామీల అమలులో కాంగ్రెస్ విఫలమయ్యిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ గెలిచిందని విమర్శించారు. గృహలక్ష్మి పథకం రద్దుతో లక్షలాది మంది రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు రెండో విడబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందని కానీ కాంగ్రెస్ దళితబంధును పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామన్నారని. ఇంకా ఇవ్వలేదని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే దాకా కాలయాపన చేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ఫార్మా సిటీ రద్దు ప్రకటనతో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ఎలాంటి అవగాహన లేకుండానే మంత్రులు మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. మోసపూరిత ప్రకటనలు చేయడం కాంగ్రెస్ మానుకోవాలని హితవుపలికారు. నమ్మి ఓటేసిన యువతకు కాంగ్రెస్ మొండిచేయి చూపించిందని విమర్శించారు.

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ఏడుగురికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో నాంపల్లి కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. ఈ కేసులో 7 మంది నిందితులకు ఒకేసారి నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. నాంపల్లి కోర్టు శుక్రవారం ముద్దాయిందరినీ ఎగ్జామినేషన్ కొరకు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాలను నిందితులు %ూ17, 18, 23, 25, 27, 28,ూ%37 బేఖాతరు చేస్తూ కోర్టుకు హాజరుకాలేదు. విచారణకు గైర్హాజరైన నిందితులు.. గైర్హాజరు పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే నిందితులుకు అనుమతి నిరాకరిస్తూ వారిపై నాంపల్లి న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

## ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సెలవులు ఇచ్చారు. సెలవుల సమయంలో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణలోని జూనియర్ కాలేజీ విద్యార్థులకు సంక్రాంతి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు సెలవులు ఇచ్చింది. తిరిగి 17వ తేదీన కళాశాలలు ప్రారంభమవుతాయని తెలిపింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన షర్మిల

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రికి అందించారు. ఈ నెల 18న అట్లూరి ప్రియతో షర్మిల తనయుడి నిశ్చితార్థం, ఫిబ్రవరి 17వ తేదీన వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో షర్మిల పలువురికి వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి ఆహ్వాన పత్రికను ఉంచి తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత తన సోదరుడు, ఏపీ సీఎం జగన్ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి పత్రికను అందించారు.

## స్టాఫ్ నర్స్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌పై అభ్యంతరాల స్వీకరణకు ప్రకటన విడుదల

*జనవరి 15 వరకు అభ్యంతరాలకు అవకాశం*



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో స్టాఫ్ నర్స్ రిక్రూట్మెంట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌పై అభ్యంతరాలను స్వీకరిస్తామని మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు ప్రకటించింది. అభ్యర్థుల అభ్యంతరాలను జనవరి 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా బోర్డుకు సమర్పించాలని పేర్కొన్నది. ఇదిలా ఉండగా, స్టాఫ్‌నర్సు రిక్రూట్ మెంట్‌పై కొంత మంది అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గవర్నమెంట్ జాబ్‌లో ఉండి ఎన్‌వోసీలు ఇవ్వకుండా వెరిఫికేషన్‌కు హాజరయ్యారని, మెరిట్ లిస్టు విషయంలో తప్పులున్నాయని మరి కొంత మంది నర్సింగ్ అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ఎన్‌వోసీ లేకుండానే వెరిఫికేషన్ అనే పేరిట ఓ వార్తను దిశ పత్రిక శనివారం ఉదయం ఎడిషన్‌లో ప్రచురించింది. దీనికి స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేయాలని అధికారులకు సూచించారు. అభ్యర్థుల సందేహాలను జనవరి 17 లోగా నివృత్తి చేయాలని ఆదేశించారు.

## ముగిసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. గత నెల 28 నుంచి నేటి వరకు అన్నీ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల వారీగా ప్రజల వద్ద నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. చివరి రోజు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. గడువు ముగియడంతో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కోటి 30 లక్షల అప్లికేషన్లు వచ్చి ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చిన దరఖాస్తులను ప్రత్యేక సాఫ్ట్ వేర్‌లోకి అప్ లోడ్ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. ఈ ప్రక్రియను ఈనెల 17న పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. డాటా ప్రాసెసింగ్ పూర్తి అయిన అనంతరం ఆరు గ్యారెంటీల్లోని స్కీమ్‌ల లబ్దిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిసినా ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం నేటి నుంచి ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్లికేషన్లను స్వీకరించనున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అధికారులే గ్రామాలు, వార్డులలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు నోడల్ అధికారులను నియమించింది. ఇకపై గ్రామసభల్లో కాకుండా మండల కార్యాలయాల్లో అప్లికేషన్లు స్వీకరించనున్నారు. ఈ మేరకు అప్లికేషన్లు చేయని వారు ఎవరూ ఆందోళన చెందవద్దని దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

## పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్ రేవంతే

మొదటి పేజీ తరువాయి

ఎక్కువగా ఉన్నాయి. పలువురి దృష్టి పిసిసి పదవిపై ఉన్నా.. ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేదని అంటున్నారు. పార్లమెంటులో కనీసం 14 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. సిఎం రేవంత్ ఇప్పుడు తన దృష్టినంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపి సీట్లు సాధించడంపై పెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఇదే కోరుకుంటోంది. అందువల్ల పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగించాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే పార్లమెంట్ ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి సిఎంగాను, పిసిసి చీఫ్‌గానూ కొనసాగుతారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం ఎంతో నమ్మకంగా ఉంది. అందుకనే ముఖ్యమంత్రి పదవితోపాటు పార్టీ పగ్గాలను కూడా ఆయన వద్దే ఉంచింది. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నవారే పిసిసి అధ్యక్షుడిగానూ వ్యవహరించిన దాఖలాలు తక్కువ. ఇప్పటివరకూ తెలుగునాట ఒక్క సందర్భంలోనే అలా జరిగింది. మర్రి చెన్నారెడ్డి మొదటిసారి ముఖ్యమంత్రి అయిన ప్పుడు కొంతకాలం ఆయన పిసిసి అధ్యక్షుడుగానూ వ్యవహరించారు. ఆ తర్వాత మళ్లీ ఆ ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో పిసిసి అధ్యక్ష పదవిని మరొకరికి కట్టబెడితే లేనిపోని వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. పైగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించిన రేవంత్, లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం చేకూరుస్తాడనే నమ్మకంతో పిసిసి అధ్యక్ష పదవిని మార్చకేడదన్న నిర్ణయంతో ఉంది. పార్టీపై కూడా రేవంత్ తనదైన శైలిలో పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కప్పల తక్కెడ అనీ, అసమ్మతులకు కేరాఫ్ అడ్రస్ అనీ పేరు. రేవంత్ కి ఈ విషయం ఇంకాస్త ఎక్కువే తెలుసు. అందుకనే మొదటి రోజునుంచీ పార్టీలో అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎలాంటి భేషజాలకూ పోవడం లేదు. కాంగ్రెస్‌లో ఉన్న సీనియర్లను గౌరవిస్తూనే తను నిమిత్త మాత్రుడిని అన్న రీతిలో ముందుకు సాగుతున్నారు. వారందరిని మంత్రులుగా తీసుకున్నా కలుపుకుని పోతున్నారు. మొదటిసారిగా ప్రధాని మోడీని కలిసేందుకు అపాయింట్ మెంట్ లభించినప్పుడు, రేవంత్ ఒక్కరే వెళ్లి ప్రధానిని కలిసి ఉండవచ్చు. కానీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ప్రెస్ మీట్ లోనూ భట్టికి మైక్ ఇచ్చి మాట్లాడమన్నారు. తాను ప్రధానితో ఏం మాట్లాడననే విషయమై పార్టీలో వదంతులు రేకెత్తకూడదని ముందుచూపుతోనే ఆయన ఇలా చేశారు. అలాగే ఉత్తమ్‌తో కలసి వెళ్లినప్పుడు కూడా ఇలాగేచేశారు. కేంద్రమంత్రులను కలిసిన వివరాలను ఉత్తమ్ వివరించారు. మంత్రులకు శాఖల కేటాయింపుల కూడా ఢిల్లీ పెద్దల అనుమతితోనే చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా, మంత్రుల్లోనూ, ఎమ్మెల్యేలలోనూ అసమ్మతి మొదలయ్యేది. ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రిపై అధిష్ఠానానికి ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పేవారు. ఈ సంస్కృతికి రేవంత్ చెక్ పెడుతూ, తన నిర్ణయాలకు ముందుగానే అధిష్ఠానం అనుమతి తీసుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ అయన అధిష్ఠానం అనుమతి తీసుకున్నారని, రేపోమాపో కొన్నిపోస్టుల భర్తీ జరుగుతుందనీ తెలుస్తోంది. మంత్రులలో చాలామంది కంటే వయసులో రేవంత్ చిన్నవారు. వయసులోనూ, పార్టీలోనూ తనకంటే అనుభవం ఉన్నవారనే ఉద్దేశంతో మంత్రులకు సముచిత గౌరవం ఇచ్చి ముందుకు తీసుకుని వెళుతున్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీని తెలంగాణనుంచి పోటీ చేయించాలన్న నిర్ణయం వెనక కూడా పార్టీ విజయం ఆధారపడి ఉంది. అదే జరిగితే, సోనియాగాంధీ ఇమేజీతో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు రేవంత్ ప్రభుత్వానికి ఒక సవాల్ అనే చెప్పాలి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వం, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు జరపడం కత్తిమీద సాములాంటిదే. అయితే చిత్తశుద్ధితో ముందుకు సాగాలని నిర్ణయించడం ద్వారా ఒక్కో పథకాన్ని గట్టెక్కించవచ్చు. అందుకే పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సాగాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చు. అందుకే ఎంపి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలి. అప్పటివరకు రేంవత్ ఉంటేనే పార్టీ గట్టెక్కే పరిస్థితులు ఉన్నాయి.

## చలాన్ల రాయితీపై భారీ స్పందన

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు వసూలు చేసేందుకు రాయితీ ప్రకటించింది. దీంతో వాహనదారుల నుంచి మంచి స్పందన వస్తుంది. చాలా మంది వాహనదారులు పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు చెల్లిస్తున్నారు. డిసెంబర్ 26, 2023 నుంచి ట్రాఫిక్ చలాన్లపై రాయితీ ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది డిసెంబర్ 25 వరకు ఉన్న వాటిపై భారీగా రాయితీ ప్రకటించింది. దీంతో గత 11 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా 76.79 లక్షల చలానాలకు సంబంధించి రూ.66.77 కోట్ల చెల్లింపులు జరిగినట్లుగా పోలీసులు చెప్పారు. ఆ రాయితీ జనవరి 10 వరకు అవకాశం ఉంది. ఇలోగా మరిన్ని చెల్లింపులు ఉండే అవకాశం ఉంది. రాయితీని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీసేవ, పేటీఎం, టీ వ్యాలెట్, నెట్‌బ్యాంకింగ్ ద్వారానూ చెల్లింపులు స్వీకరిస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం బైక్‌లు, ఆటోలపై ఉన్న పెండింగ్ చలాన్లకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, కార్లు,హెవీ మోటార్ వెహికల్స్‌కు 60 శాతం రాయితీ ప్రకటించింది. దీంతో భారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. నకిలీ వెబ్ సైట్ క్రియేట్ చేసి డబ్బులు కొల్లగొడుతున్నారు. దీనిపై కూడా పోలీసులు వాహనదారులను అప్రమత్తం చేసింది.

## ధరణిని కొనసాగిస్తారా లేక రద్దు చేస్తారా

మొదటి పేజీ తరువాయి



పడ్డారు. ధరణి వల్ల చాలా మంది పేదలు కూడా భూములు కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ధరణి పోర్టల్ పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణిని కొనసాగించారు. ధరణిపై ప్రతిక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. కాంగ్రెస్ తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా ధరణిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ధరణిలో మార్పులు చేర్పులు చేసి కొనసాగిస్తారో లేదో లేక రద్దు చేస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ విధానం ఏమిటో తెలిసిన తర్వాతే తాము తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే ప్రభుత్వ నిర్ణయం చెప్పడానికి గడువు కావాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టును కోరారు. దీంతో ప్రభుత్వానికి నాలుగు వారాలపాటు సమయం ఇస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత న్యాస్థానం పేర్కొంది. తదుపరి విచారణను ఫిబ్రవరి 2కు వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగులపల్లిలో పలు సర్వే నెంబర్లల్లోని 146 ఎకరాల క్రయవిక్రయాలకు చెందిన దస్తావేజుల సర్టిఫైడ్ కాపీలను గండిపేట తహసీల్దార్ ఇవ్వడం లేదంటూ హైదరాబాద్‌కు చెందిన ఎ. జైహింద్ రెడ్డి, మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన హైకోర్టు పై విధంగా స్పందించింది. ధరణి వెబ్ సైట్ పై గతంలో కూడా హైకోర్టు విచారణ జరిపింది. సీసీఎల్ఏను వ్యక్తిగతంగా కోర్టుకు పిలిపించుకుని పలు అంశాలపై ప్రశ్నించింది. గ్రామ, మండల స్థాయి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ల ద్వారా క్రోడీకరించి వాటిని పరిష్కరించాలని స్పష్టం చేసింది. అమలు నివేదిక అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏకు స్పష్టం చేసింది. అయినప్పటికీ ధరణి సమస్యలు పరిష్కారం కాలేదు. శుక్రవారం జరిగిన విచారణ సమయంలో సమస్యల పరిష్కారానికి మాడ్యుల్స్ ఏర్పాటు కాలేదని గుర్తించిన హైకోర్టు అసలు ధరణి పోర్టల్‌ను కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందో లేదో చెప్పాలని పేర్కొంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఉపాధి హామీకి ఆధార్ గండం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తెరపైకి తెచ్చింది. ఇప్పటికే బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తగ్గించి, పనులు లేకుండా చేస్తున్న బిజెపి సర్కారు ఏదో ఒక కొర్రీ పెడుతూ కూలీల ఉపాధిని దెబ్బ తీస్తున్నది. ఆధార్ అనుసంధానం జరగనిదే ఇకపై పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు పుట్టవు, వేతనాలు అందవు. లోపభూయిష్టమైన ఈ ప్రక్రియతో పేదల జీవితాలకు ఒక దెబ్బ తగిలింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆధార్‌తో అనుసంధానించి వేతనాలు చెల్లించే విధానం జనవరి 01, సోమవారం నుండే ప్రారంభమైంది. ఈ విధానంపై ఇప్పటికే పలు విమర్శలు వచ్చినప్పటికీ ప్రభుత్వం వాటిని బేఖాతరు చేసింది. జాబ్ కార్డులతో ఆధార్ అనుసంధానం కాని కార్మికులకు ఇకపై వేతనాలు లభించే అవకాశం లేకుండా పోయింది. ఎంతో కాలంగా అసలు గ్రామీణ ఉపాధి హామీ పథకం మీద ఆది నుండే గుర్రుగా వున్న మోడీ ప్రభుత్వం ఇప్పుడు పేదల మీద సాంకేతికతను ఆయుధంగా వాడుతూ కోట్లాది మందిని దూరం చేయడానికి సిద్ధపడింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు కలిగిన వారిలో గత నెల 27వ తేదీ నాటికి 34.8% మందికి ఆధార్ నెంబరుతో అనుసంధానం జరగలేదు. ఈ పద్ధతి కింద కార్మికుడి బ్యాంక్ ఖాతా, జాబ్ కార్డు ఈ రెండూ ఆధార్‌తో అనుసంధానం కావాల్సి వుంటుంది. ఈ ఖాతా భారత జాతీయ చెల్లింపుల కార్పొరేషన్ మ్యాపర్‌తో కూడా అనుసంధానం కావాలి. ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసినప్పటి నుండీ కార్మికుల జాబ్ కార్డుల తొలగింపు గణనీయంగా పెరిగింది. విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలతో కూడిన 'లిబ్‌టెక్ ఇండియా' కన్సార్టియం తెలిపిన వివరాల ప్రకారం గత 21 నెలలలో 7.6 కోట్ల మంది కార్మికులను ఈ వ్యవస్థ నుండి తొలగించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అందించిన సమాచారం ప్రకారమే డిసెంబర్ 27వ తేదీ నాటికి జాబ్ కార్డు హోల్డర్లలో 34.8% మంది తాజా చెల్లింపుల పద్ధతిని అనర్హులు అయ్యారు. గత మూడు ఆర్థిక సంవత్సరాలలో కనీసం ఒక్క రోజైనా పని చేసిన కార్మికులలో 12.7% మంది ఇప్పటికీ చెల్లింపుల విధానంతో అనుసంధానం కాలేదు. గ్రామీణ కుటుంబాలకు ఏడాదిలో కనీసం వంద రోజులు పని కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నీరుగారి పోతోంది. ఈ పథకానికి మంచి ఆదరణ వున్నప్పటికీ ప్రభుత్వం దానిపై తగిన శ్రద్ధ చూపడం లేదు. 2023 బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయింపులు కూడా గణనీయంగా తగ్గించింది. 2022- 23 ఆర్థిక సంవత్సరంలో 89,400 కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం 2023- 24లో దానిని 60,000 కోట్ల రూపాయలకు కుదించింది. కోట్లాది మంది పేద ప్రజల్ని కనీస ఆదాయం కూడా సంపాదించకుండా చేయడానికి సాంకేతికతను మోడీ ప్రభుత్వం ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటుంది. ఉపాధి హామీ చెల్లింపుల్లో ఎబిపిఎస్‌ను తప్పనిసరి చేయడమనేది కొత్త సంవత్సరంలో దేశంలోని కార్మికులకు మోడీ ప్రభుత్వ ఇచ్చిన క్రూరమైన కానుక అయింది. గత రెండేండ్లలో 7.6 కోట్ల మంది రిజిష్టర్డ్ కార్మికులు జాబ్ కార్డ్ కోల్పోయారు. దీంతో వీరంతా పని హక్కును కోల్పోయారు. ఎబిపియస్‌ను తప్పనిసరి చేయటం ద్వారా 2022 -23లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాబ్‌కార్డుల తొలగింపునకు తెరలేపింది. దీంతో మొత్తం కార్మికుల్లో 87.52 శాతం యాక్టివ్ వర్కర్స్ మాత్రమే ఎబిపియస్‌కు అర్హులవుతుంటే గడిచిన 11 నెలల్లో 12.5 శాతం మంది అనర్హులయ్యారు. ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన, వేతనాల చెల్లింపులకు జాబ్ కార్డు, బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసిన ఈ విధానం కూలీలకు శరాఘాతం. సాంకేతిక సమస్యలకు తోడు చాలా కారణాలతో ఇది ఎంత లోపభూయిష్టంగా అమలు జరుగుతున్నదో ఇప్పటికే కేంద్రానికి ఈ రంగంలో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు పలుమార్లు తెలియచేశాయి. గత సంవత్సరం ఫిబ్రవరి నుంచీ ఈ విషయంలో పట్టుదలగా ఉంటూ, మొదట్లో ఆగస్టు నెలాఖరు, ఆ తరువాత డిసెంబరు 31 గడువులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం తొలి రోజునుంచి దీనిని అమల్లోకి తేవడంతో అనుసంధానం జరగని కూలీలు ఇప్పుడు నిరాశగా వెనుదిరుగుతున్నారు. జాబ్‌కార్డు ఆధారంగా కూలీ పని చేసుకొని, బ్యాంకు ఖాతాలో కూలీపడితే మురిసిపోయే స్థితిపోయి, మధ్యలో ఆధార్‌తో లంకె ఏర్పడింది. ఈ మూడింటిలోని వివరాలు ఏకరీతిలో వుండాల్సిరావడం వారి పాలిట శాపమైంది. ఉపాధి హామీ లబ్ధిదారు పేరు, వారి బ్యాంక్ వివరాల జోడీతో ఖాతా ఆధారంగా నగదు బదిలీ జరిగిపోయే సులువైన పద్ధతి పోయి, ఈ ఆధార్ బేస్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎబిపియస్)ను తీసుకొచ్చారు. దీని ద్వారా పథకంలో అక్రమాలను నిరోధించవచ్చని, వేతనాలు కూడా సత్వరమే అందించవచ్చని, పని కల్పన నుంచి వేతనం అందే వరకూ కూలీలకు అన్యాయం జరగకుండా చూడవచ్చనేది ప్రభుత్వ పెద్దల వాదన. అసలు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించడం నుంచి, సామాజిక భద్రతకు ఉద్దేశించిన పథకాలన్నింటినీ ఈ ఎబిపియస్ విధానంలోకి తేవడం మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ మంత్రిత్వశాఖ ఆదిలో దీని అమలుకు నిర్ణయించినప్పుడు మొత్తం ఉపాధి హామీ కార్మికుల్లో 40% మాత్రమే అర్హులు. లబ్ధిదారు ఆధార్ సంఖ్య వారి జాబ్‌కార్డుతో, బ్యాంకు ఖాతాతో సంధానం కావడంతో పాటు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా బేస్‌తో మ్యాప్ కావాలి. అలాగే సదరు బ్యాంకు గుర్తింపు సంఖ్య కూడా మ్యాప్ కావాలి. హక్కుదారుడికి ఎక్కువ ఖాతాలుంటే అది మరో చిక్కు. ఇక ఆధార్, జాబ్ కార్డ్, బ్యాంకు ఖాతాల్లో లబ్ధిదారు పేరు, ఇంటి పేరు, వివరాల్లో ఏ మాత్రం తేడాలున్నా, స్పెల్లింగ్ పొరపాట్లున్నా వాటిని సరిచేయించుకోవడం కార్మికులకు బ్రహ్మప్రళయం అవుతున్నది. దీనితో స్థానిక అధికారులు కార్మికుల పేర్లు తొలగించడం మొదలుపెట్టారు. దేశ వ్యాప్తంగా ఏడాదిన్నర కాలంలో ఆరు కోట్లమంది ఉపాధికి దూరమయ్యారనే అంచనాలున్నాయి. ఆగస్టు నెల చివరికి గడువు పెంచినప్పటికి కూడా 40 శాతం మంది ఎబిపియస్‌కు అనర్హులుగా ఉండిపోయారు. గ్రామీణ మంత్రిత్వశాఖ అధికారికంగా చెప్పిన ప్రకారమే మొన్న డిసెంబరు 27 నాటికి జాబ్‌కార్డులు వున్న వారిలో 34.8 శాతం ఈ పేమెంట్ విధానానికి దూరంగా మిగిలిపోయారు. అసలు ఎబిపియస్‌లో నగదు బదిలీకి తక్కువ సమయం పడుతుందన్న ప్రభుత్వం వాదనే సరైనది కాదు.

# అర్హులైన దరఖాస్తులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్**




వరంగల్, జనవరి 06(తీన్మార్ న్యూస్): అర్హులైన దరఖాస్తులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కాజీపేట 63 డివిజన్ వాటర్ టాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి మరియు ఇందిరమ్మ ఇండ్లు మొదలైన పథకాలను పొందడానికి ఈ సభలను నిర్వహించడం జరుగుతుందని, 63 డివిజన్ వాటర్ టాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని అన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేద వారికి సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్ట్రము దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా మెరుగైన రాజీవ్ ఆరోగ్య శ్రీ పతాకాన్ని కూడా అమలు చేసామని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేస్తోందని, ప్రజలకు హామీనివ్వడం జరిగింది. గత పదేళ్ళలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రజలకు చేరువగా పాలనన అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ప్రభుత్వం "ప్రజా పాలన" కార్యక్రమాలను చేపడుతుంది, రాష్ట్రంలోని నిజమైన లబ్దిదారులకు దశల వారీగా, నిర్ణీత కాల వ్యవదిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మరియు ఆరు గ్యారంటి నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, 62 వ డివిజన్ కార్పో రేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాజీపేట తహశీల్దార్ భావుసింఘ్ మాజీ కార్పోరేటర్ గుంటి కుమార్, సుంచు అశోక్, టిపీసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మహమ్మద్ అంకుష్, క్రాంతి భరత్, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, పాలడుగుల ఆంజనేయులు, షేక్ అజ్గర్, కొండా శివ, టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ కొ-ఆర్డినేటర్ మోసేస్ పాల్ ఆనంద్ కుమార్ (ఎం.పి ఆనంద్) బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కాలపు వేతనాలు ఇప్పించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కి విజ్ఞప్తి**
**- చేసిన తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ & బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం నాయకులు**



హనుమకొండ, కలెక్టరేట్ జనవరి 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ & బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం నాయకులు జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి బోకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాక్షలు తెలియజేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ & బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం మరియు జెఎసి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తేది 06-7-2023 నుండి తేది 09-8-2023 వరకు 35రోజులు సమ్మె చేశామన్నారు. దానిలో భాగంగా మన హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ లలో పనిచేయుచున్న కారోబార్, బిల్ కలెక్టర్లు,ఎలక్రిషన్స్, పంపు ఆపరేటర్స్, అటెండర్స్, స్వీపర్స్, సపాయి సిబ్బంది అందరూ కలిసి 35రోజులు సమ్మె చేశాం అట్టి సమ్మె కాలపు వేతనంలు ఇప్పించాలని ఈరోజు జిల్లా పంచాయతీ అధికారి కి కారోబార్ & బిల్ కలెక్టర్ల,ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించగా డిపివో వెంటనే సానుకూలంగా స్పందించి జిల్లాలోని అన్ని మండల పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. డిపివో కి సంఘం పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తగరం శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, రాష్ట్ర కార్యదర్శి వంగా రవీందర్, దేవుల్లపల్లి కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

**- గొప్ప మనసు చాటుకున్న బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్**




మంచాల, జనవరి 06(తీన్మార్ న్యూస్): ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం చేసి బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ తన గొప్ప మనసు చాటుకున్నారు. మంచాల మండలం, బండలేమూర్ గ్రామానికి చెందిన ఆంగోత్ జ్యోతి శ్రీను నాయక్ దంపతుల ఏకైక కుమార్తె ఆంగోత్ సంతోష వివాహానికి గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. దాదాపుగా 10 సంవత్సరాల నుండి గ్రామంలో జరిగిన ప్రతి ఆడపడుచు వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తున్నానన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ ముందుండి తన వంతుగా గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ సహాయం చేస్తు వస్తున్నారు. నా కూతురి వివాహానికి కూడా తన వంతు సహాయం చేసినందుకు చాలా కృతజ్ఞత తెలుపుతూ ఉన్నాము అని జ్యోతి శ్రీను నాయక్ దంపతులు తెలిపారు. ఈ యొక్క యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్, వార్డు నెంబర్ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, వార్డు నెంబర్ దోర్జి కిషన్ నాయక్, కాంగ్రెస్ యువ నాయకుడు లచ్చిరాం, మాజీ వార్డు నెంబర్ శివమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కుర్తి గ్రామంలో ప్రజా పాలన


**- కాంగ్రెస్ ప్రభుత్వ అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ**
**- ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 06(తీన్మార్ న్యూస్): జిల్లాలోని పిట్లం మండలం, కుర్తి గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం, ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా ముఖ్య అతీతిగా రాష్ట్ర టూరిజం, పర్యటక, పూర్వస్తు, సంస్కృతిక, ఎక్సయింజ్ శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు హాజరైనారు. నారాయణ ఖేడ్ నియోజక వర్గా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, స్థానిక జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్లే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. అనంతరం వారు సభనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి కూడా దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగా నియామకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఇలా ఎన్నో హామీలను బుట్ట దాఖలు చేశారు. ప్రజలనే కాదు చివరకు మంత్రులను కూడా ప్రగతి భవన్ లోకి అనుమతివ్వ లేదు. అంతే కాకుండా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారు. గ్రామాలు, తండాలు మౌలిక వసతుల్లో, అభివృద్ధిలో గతంలో ఎట్లా ఉండేనో ఇప్పుడు కూడా అట్లానే ఉన్నాయి. ఇవన్నీ గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మా ఆకాంక్షలు నెరవేరుతాయని భావించిన ప్రజలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతాం. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రెండు హామీలను నెరవేర్చారు. ఆరు గ్యారంటీల అమలు భాగంగా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నాం. హామీలను దశల వారీగా అమలుపూర్వస్తు, ఎల్లప్పుడూ ప్రజల కొరకే పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి వివరాలు రాంపూర్ పిఏసిఎస్ డైరెక్టర్ మిర్యాల గంగారం, జక్కపురం బాలయ్య,పంతంగి పెద్దకాషిరాం, నాగబూషణం, గుల లక్మయ్య, మొల్ల బందేల్లి, మార్గం సాయిలు, సతీష్, ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, మరియు జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు వెంకట్ రెడ్డి, సంగ్రామ్, మహేందర్ రెడ్డి, సంతోష్, సురేష్ రెడ్డి, ఎం.గంగారం, మాజీ సర్పంచ్ మైషయ్య, రమేష్, పి.సాయిలు, రాజయ్య, బి.సాయిలు(చిన్న), బి.సాయిలు, షాదుల్, సుభాష్, వలి, గూడుసాబ్ మహిపాల్, జ్ఞానేశ్వర్, రహీమ్, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రారంభం



ఆలేరు, జనవరి 06(తీన్మార్ న్యూస్): మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అందిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను శనివారం అధికారులు ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి



**- ఎంపీపీ గంధ మల్ల అశోక్**

ఆలేరు, జనవరి 06(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీ ల పథకాల కోసం ప్రజలంతా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని తూర్పుగూడెం లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల శ్రీశైలం, ఎంపిటిసి బత్తుల నరేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీ ఓ సలీం, పంచాయతీ కార్యదర్శులు ఇందిరా, కనుక రాజు, రాహుల్ రెడ్డి, మహేందర్, తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



**ఓబిసి మండల అధ్యక్షుడు మధు**

ఆలేరు, జనవరి 06(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆలేరు ఓబిసి మండల అధ్యక్షుడు బంధారపు మధు గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా హాజరై లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఐలయ్య యువసేన ఆలేరు మండల అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వంగాల శ్రీను, తదితరులున్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా జాంబవ మహాసేన నీర్నెముల



రామన్నపేట, జనవరి 06(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు (29) గత వారం అకాల మరణం చెందారు. తనకు ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు కలిగి ఉన్నారు. వారికి జాంబవ మహాసేన తరపున రూ.13300/- రూపాయలను మృతుడి భార్య చిప్పలపల్లి రేణుక కి అందజేసి జాంబవ మహాసేన సభ్యులు మానవత్వం చాటుకున్నారు. వీరిని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, చిప్పలపల్లి ఎల్లయ్య, నోముల శంకరయ్య, నోముల సుదర్శన్, ముత్యాల రమేష్, నోముల విష్ణు, నోముల చిరంజీవి, నోముల మల్లేష్, ఎట్టెల్లి స్వామి, చిప్పలపల్లి నర్సింహా, రాములు, శివ, స్వామి, కిష్టయ్య, మురళి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రుణపడి ఉంటాం

**- కాంగ్రెస్ నాయకులు నరసింహ నాయుడు**



పెబ్బేరు, జనవరి 06(తీన్మార్ న్యూస్): సూగూర్ గ్రామానికి 2 సంవత్సరాల నుంచి బస్సు లేక ప్రజలు అనే రకాలుగా ఇబ్బంది పడుతుంటే ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ నాయుడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా గ్రామ ప్రజల పడే ఇబ్బందులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడి మా గ్రామానికి బస్సు వచ్చేటట్లు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ప్రజలు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నరసింహనాయుడు, కొత్త సూగూర్ గ్రామ అధ్యక్షుడు గోవిందు, ఉప్పరి స్వామి శివుడు, మండగిరి రాముడు, తెలుగు బాలరాజు, హుస్సేన్, మన్యం రాధాకృష్ణ, గొల్ల రాఘవేంద్ర, కొత్త సూగూర్ పరమేష్, మహేందర్, ఎర్రవట్టి రాజు, ట్రాక్టర్ వెంకటయ్య, బాలపీర్, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు మండల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- హాజరైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 06(తీన్మార్ న్యూస్): జిల్లాలోని కందుకూరు మండల పరిధిలో మంజూరైన 108 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కందుకూరు వరకు మెట్రో వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మెడికల్ కళాశాల తో పాటుగా ఒక్కో గ్రామానికి 10 లక్షల చొప్పున మంజూరైన నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గతంలో ఎలాంటి హామీ ఇవ్వకున్న, ఎవరు అడగకున్న ఒక రైతుగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఎకరాకు 10 వేల చొప్పున రైతు బంధు




పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అదేవిధంగా గుంట భూమి ఉన్న రైతు చనిపోతే 5 లక్షల భీమా సౌకర్యం కల్పించారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రైతు బంధు నిధులు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. శనివారం నాడు రెండు మండలాల్లో 168 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించినట్లు తెలిపారు. వారందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి యావత్ జాతి గర్వించే విధంగా పథకాలు అమలు చేసారని, తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జపీటీసీ బొక్కజంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ చెంద్రశేఖర్, ఆర్డిఓ సూరజ్, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీసీలు, డైరెక్టర్ లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







రాజాపేట, జనవరి 06(తీన్మార్ న్యూస్): పుట్టగూడెం గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజపేట మండలం, పుట్టగూడెం, కొండేటి చెరువు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఇంటి ఖర్చుల కోసం 2500 రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఏటా రైతు భరోసా క్రింద 15 వేలు, భూమి లేని నిరుపేదల రైతు కూలీలకు 12 వేలు, చేయూత క్రింద 4 వేల రూపాయల పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్నదని, విద్యా వికాసం పథకం క్రింద విద్యార్థులకు త్వరలో అమలు జరుపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాను పుట్ట గూడెం గ్రామాన్ని దత్తత తీసుకొని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కొండేటి చెరువులో ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి రోడ్లు కోసం నిధులు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవి రాములు, చెరుకు విజయ కనకయ్య, జడ్పి సిఈఓ కృష్ణా రెడ్డి, తహశీల్దార్ దామోదర్, ఆర్ఐ లు సలీం, రమేష్, ఎస్సై సుధాకర్ రెడ్డి, ప్రజల, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలి

**- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య**

నేరేడుచర్ల, జనవరి 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల శివారు సర్వేనెంబర్ 243, 244 లో గల ప్రభుత్వ భూమిలో పేదలకు 126 గజాల ఇంటి స్థలం కేటయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లన్న మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి 200 మంది పేదలు నేరడిచర్ల సర్వేనెంబర్ 243, 244 లో గుడిసెలు వేసుకొని పేదలు నివసిస్తున్నారు కానీ అనేకసార్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిస్తారని నమ్మవలకి పోలీసులను రెవిన్యూ వారిని పంపించి గుడిసెలను దౌర్జన్యంగా ఖాళీ చేయించి పేదల పైన అక్రమ కేసులు పెట్టి మోసం చేసిందని అన్నారు. కాబట్టి పేదలకు ఇందిరమ్మ




ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన పేదలందరికీ సోషియో ఎకానమిక్ సర్వే జరిపించి 126 గజాల స్థలం కేటాయించి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని మా పార్టీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# అయోధ్య అక్షింతల వితరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట, జనవరి 06(తీన్మార్ న్యూస్): మండల కేంద్రమైన రాజాపేట లో అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతల వితరణ గడపగడపకు నిర్వహిస్తున్న సందర్భంలో శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అక్షింతల కలశాన్ని తలపై పెట్టుకుని ప్రదర్శనలో పాల్గొని తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య రాముని అక్షింతలు మోయడం తన జన్మ ధన్యంగా భావించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరామ నామ జపంతో మార్మోగిన రాజాపేట

**- భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా గడపగడపకు అయోధ్య అక్షింతల వితరణ**



రాజాపేట, జనవరి 06(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో శనివారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం భక్తజన సందోహంతో "శ్రీరామ నామ" జపం చేస్తూ గడపగడపకు చేపట్టారు. ఈ సందర్భంగా అన్ని వాడల నుంచి అన్ని కులాల వారు పిల్లలు, పెద్దలు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన వారు, ఆర్ఎస్, భజరంగ్ దళ్, సత్యసాయి సేవా సమితి, నేస్తం యూత్, అంబేద్కర్ యూత్,ఇతర యువజన సంఘం సేవా సమితి సభ్యులు, అన్ని పార్టీల వారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా సంతోషంగా పాల్గొన్నారు. గ్రామంలోని సుమారు 1000 నివాస



గృహాలలో ఇంటింటికి అయోధ్య శ్రీరాములోరి పాదస్పర్శ పవిత్ర అక్షితలు అందజేశారు. మొదటగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అక్షింతల కలశాలకు, ధ్వజాలకు, అయోధ్య నుంచి వచ్చిన ఫోటోలు కరపత్రాలకు ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గావించారు. అక్షింతల కళాశాలను పూలతో అలంకరించి ధ్వజాలను చేత పట్టుకుని భక్తజనులందరూ శ్రీరామ నామస్మరణతో గడపగడపకు బయలుదేరారు. ప్రదర్శనగా ప్రధాన వీధుల గుండా సామూహికంగా మహిళలు మంగళహారతులతో రాగా పండుగ వాతావరణం లో గ్రామమంతా కలిసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని వివిధ ఆలయాల అర్చక స్వాములు బ్రాహ్మణోత్మలు మఠంల రామేశ్వర్ దాస్, వైరాగ్యం చంద్రశేఖర పంతులు, మధుసూదన రావు పంతులు, రాపాక భాగ్యలక్ష్మి, లు మంత్రోచ్చారణలు చేస్తూ ఇంటింటికి అయోధ్య అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోని మహిళలు స్వాగతం పలికారు. భజనలు చేస్తూ శ్రీరాముని స్మరిస్తూ ఈనెల 22వ, తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరూ చేపట్టాల్సిన పూజా కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి జెండా అయోధ్యరామాలయ చిత్రపటం కరపత్రం అందజేశారు. ఈనెల 22వ తేదీన శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ప్రత్యేక పూజలు జరుగుతాయని అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని ఆలయాలలో దేవత మూర్తుల దర్శనాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ పొలిమేరలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం నుంచి గడపగడపకు అక్షింతల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్య రామ జన్మభూమి అక్షింతలు నేరుగా ఇంటికి రావడం తాము చేసుకున్న అదృష్టమని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయంలో తాముండడం జన్మ ధన్యమైందని ప్రజలు సంతోషంగా తెలియజేశారు.



# పారా లీగల్ వాలంటీర్ నియామకాల ప్రక్రియ ప్రారంభం

**- సామాజిక కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 06(తీన్మార్ న్యూస్): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఆద్వర్యములో జిల్లా వ్యాప్తంగా భువనగిరి, రామన్నపేట్, ఆలేరు, చౌటుప్పల్ న్యాయ సేవ సంస్థకు అనుబందంగా న్యాయ సేవలు అందించటానికి ఏర్పాటు చేయబడిన ప్యానల్ న్యాయవాదులు, రిటైనర్ న్యాయవాదులు, జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులలో ఉన్న న్యాయ సహాయ న్యాయ వాదులకు, వ్యవసాయ న్యాయ సహాయ శిభిరంలలో సేవలు నిర్వర్తిస్తున్న పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, కార్యదర్శి మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె.దశరథ రామయ్య



సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యాక్రమములో అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు కార్యాక్రమములో పాల్గొన్న న్యాయ సహాయ న్యాయవాదులను వారు అందిస్తున్న న్యాయ సేవలపై వివరాలు అడిగి తెలుసుకొని ఇంకా మెరుగైన సేవలు అందించటానికి తగిన సూచనలు చేస్తూ, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం పొందుపరిచిన ఆర్టికల్ 39ఎ ప్రకారం న్యాయ



సహాయం అర్హులైనవారికి అందించటానికి న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ఏర్పాటు అయ్యిందని, క్రిమినల్ లేదా సివిల్ కేసులలో అర్హులైన వారికి న్యాయ సేవలు అందించటం న్యాయ సేవ సంస్థలపై బాధ్యత ఉందని, ఇట్టి సేవలు మెరుగుగా అందించటానికి ప్యానల్ న్యాయవాదుల పాత్ర ఎంతో ప్రధానమైనదని, దీనికై ప్యానల్ న్యాయవాదులు పూర్తి అంకితభావంతో వారి విధులను నిర్వర్తించాలని, జాతీయ న్యాయ సేవ సంస్థ రూపొందించిన న్యాయ సేవల పథకాలు పటిష్టంగా అమలు పరుచుటలో న్యాయ సేవ సంస్థలకు పూర్తి సహకారం అందించాలని, ఫ్రంట్ ఆఫీసులలో న్యాయ సలహా న్యాయవాదులు ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయ సలహాలు, సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న వ్యవసాయ న్యాయ సహాయ శిభిరాలలో సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవల తీరును, వారి నివేదికలను పరిశీలించి, రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన చట్టపరమైన ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులపై శిభిరాల ద్వారా చైతన్య పరుచాలని, న్యాయ సహాయం కావాల్సిన వారికి సంబందిత న్యాయ సేవ సంస్థల ద్వారా న్యాయ సహాయం అందించాలని తెలిపి, సరైన సలహాలు అందించి, జాతీయ న్యాయ సేవ పథకాలలో బాగంగా పేదరిక నిర్మూలనకై ఏర్పడిన జాతీయ న్యాయ సేవ పథకముపై అవగాహన కల్పించారు.

# పుట్టగూడెంలో రాంజీ నాయక్ సహకారంతో ఉచిత జిరాక్స్ సెంటర్ ఏర్పాటు

రాజపేట, జనవరి 06(తీన్మార్ న్యూస్): మండలంలోని పుట్టగూడెం తండాలో ఉచిత జిరాక్స్ కేంద్రాన్ని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఉచిత జిరాక్స్ సెంటర్ ని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీనాయక్ చౌహాన్ తన సొంత ఖర్చుతో పుట్టగూడెం తండా వాసులకై ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎలాంటి జిరాక్స లను ఫ్రీగా తీస్తానని తెలిపారు. ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య సేవలో ప్రజాసేవే ముఖ్యమని ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడగే పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత,



సురేందర్ రెడ్డి, బల్ల యాదేశ్, మన్యా నాయక్, పుట్టగూడెం సర్పంచ్ దేవి రాములు నాయక్, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్ చౌహాన్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

**- రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి**

జవహర్ నగర్, జనవరి 06(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని భూమి కబ్జాలు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ శ్రీలక్ష్మి హెచ్చరించారు. జవహర్ నగర్ లోని పలు సర్వే నెంబర్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కాప్రా తహశీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం కూల్చివేశారు. పేపర్ లేఅవుట్లు వేసి అమాయక ప్రజల దగ్గర లక్షలు దండుకుంటున్నారని ఆమె చెప్పారు. కబ్జాదారులకు ఇప్పటికే నోటీసులు, పలు కేసులు నమోదయాయని ఆమె చెప్పారు. జవహర్ నగర్ లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని ఎవరు కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని ఆమె హెచ్చరించారు.



# కొత్త సర్కారుపై రుణమాఫీ ఆశలు




ఖమ్మం: కొత్త ప్రభుత్వం ఏర్పాటు నేపథ్యంలో రుణమాఫీపై ఉభయ జిల్లాల్లోని అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తామని గత భారాస ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీ ప్రకారం ఇంకా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రూ.836 కోట్ల మేర రుణాలు మాఫీ కావాల్సి ఉందని సమాచారం. తాజా ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ రూ.2 లక్షల లోపు రుణమాఫీకి హామీ ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆదేశాలతో ఆ ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలపై వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. మునుపటి ఎన్నికల్లో భారాస ప్రభుత్వ రూ.లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలో 3.23 లక్షల మంది అన్నదాతలు రూ.1,220 కోట్ల మేర రుణాలు తీసుకున్నారు. వీరిలో 1,20,634 మందికి చెందిన రూ.553.13 కోట్ల మాఫీ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,14760 మంది రైతులు రూ. 500 కోట్ల రుణాలు పొందారు. వీరిలో 74,927 మందికి చెందిన 331.85 కోట్ల రుణమాఫీ మంజూరైంది. వీరంతా రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న వారే. గత ప్రభుత్వం మొత్తం నాలుగు విడతలుగా రూ.25 వేల నుంచి రూ.లక్ష లోపు రుణాలున్న వారికి సొమ్ము జమ చేసింది. రూ.లక్ష వరకు రుణాలున్న వారికి రుణమాఫీ చేయలేకపోయింది. దీనివల్ల ఖమ్మం జిల్లాలో రూ.667 కోట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.168 కోట్ల మేర రుణాల నుంచి రైతులకు విముక్తి కలగాల్సి ఉంది. వీరంతా కొత్త ప్రభుత్వం నిర్ణయంపై ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కారు కొలువుదీరింది. సంబంధిత ప్రక్రియపై మార్గదర్శకాలు రూపొందించాలని ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించింది. ఉమ్మడి జిల్లాలో రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల జాబితాను రూపొందించేందుకు జిల్లాస్థాయి అధికారులు సిద్ధమవుతున్నారు. ఆ శాఖ యంత్రాంగం అర్హుల వివరాల సేకరణపై కసరత్తు చేపట్టింది. వీలైనంత త్వరగా మాఫీ వర్తింపజేయడం ద్వారా అప్పుల బాధ నుంచి బయటపడేయాలని, కొత్త రుణ సదుపాయం కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు. గత అయిదేళ్లుగా బ్యాంకుల గడపతొక్కని వారు, రుణాలు నవీకరించుకోని కర్షకులు సర్కారు ఆదేశాలకై ఎదురుచూస్తున్నారు.

# పండ్లు లేవు.. వాటి మొక్కలూ లేవు




గుర్రంపోడు :గ్రామాల్లో గుంపులుగా తిరుగుతూ ఆహారం కోసం ఇళ్లల్లో దాడులకు పాల్పడుతున్న కోతుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కోతుల ఆహార శాలలు ఏర్పాటు చేసింది. నల్గొండ జిల్లాలో వందకుపైగా స్థలాలను ఎంపిక చేయగా ప్రతి మండలానికి ఒకటి చొప్పున, కొన్ని మండలాల్లో రెండు చొప్పున కోతుల ఆహార శాలలు ఏర్పాటు చేశారు. కోతులు ఎక్కువగా సంచరించే గ్రామాలను గుర్తించిన ప్రభుత్వం నివాసాలకు దూరంగా కనీసం అర ఎకరం స్థలం సేకరించి అందులో నీటి సౌకర్యం కోసం బోరువేసి వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. ఆ మొక్కలు పెరిగి కాసే పండ్లను తింటూ తమ ఆకలి తీర్చుకుంటే ఇక అవి ఆకలితో గ్రామాల్లోకి రావని అధికారుల ఉద్దేశం. కాని ఏ కోతుల ఆహారశాల పరిశీలించినా పండ్లు లేవు.. పండ్ల మొక్కలూ లేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల నీళ్లు లేక, చుట్టూ కంచె ఏర్పాటుచేయని పరిస్థితులున్నాయి. లక్ష్యం బాగానే ఉన్నా ఆచరణలోనే విఫలమవుతున్నారన్న విమర్శలున్నాయి. నియోజకవర్గంలో కోతుల ఆహారశాలలు త్రిపురారం మండలం అంజనపల్లి, లచ్యాతండాల్లో రెండు, అనుముల మండలం చింతగూడెంలో, గుర్రంపోడు మండలంలోని పల్లిపహాడ్‌లో, నిడమనూరు మండలం వేంపాడు స్టేజీ సమీపంలో, తిరుమలగిరి మండలం ఎర్రచెరువుతండా పరిధిలోని నెల్లికల్ స్టేజీ సమీపంలో, అల్వాల గ్రామంలో ఏర్పాటు చేశారు. కానీ ఏ ఆహార శాలలోనూ పండ్ల మొక్కలు కనిపించటంలేదు. హరితహారంలో భాగంగా రెండేళ్ల క్రితం స్థలాలు గుర్తించి బోర్డులు మాత్రం భారీగా ఏర్పాటుచేసిన అధికారులు పండ్ల మొక్కలు నాటి నిర్వహణ గాలికి వదిలేశారు. అడవి జాతి పండ్ల మొక్కలైన నారింజ, రేగు, మామిడి, సీతాఫలం, వంటి పండ్ల మొక్కలు పెంచుతున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ వాటిల్లో చాలావరకు పండ్లమొక్కలు మాత్రం కనిపించటంలేదు. ఇప్పటికైనా పండ్లమొక్కలు పెంచితే కోతులకు తగిన ఆహారం దొరికే అవకాశం ఉంది. అడవిలో పెరగాల్సిన కోతులు ఆహారం దొరకక ఊళ్లలోకి వచ్చేస్తున్నాయి. గతంలో వీధుల్లో తిరిగేవి ఇప్పుడు నేరుగా ఇళ్లల్లోకి చొరబడి దాడులకు పాల్పడుతున్నాయి. కోతుల ఆహార శాలలు పెట్టారు కానీ అక్కడ కోతులు తినడానికి పండ్లు లేవు. పండ్లమొక్కలు లేవు. ఇక ఊళ్లలోకి రాకుండా ఎలా ఉంటాయి.

# యాసంగి సాగుపై చిగురించిన ఆశలు

చర్ల: తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు పరిధిలో యాసంగి సాగుపై ఆశలు చిగురించాయి. చర్ల మండలంలోని జలాశయానికి మొన్నటి వరకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో తగ్గింది. పంటలకు సాగునీటి విడుదల కష్టమేనన్న పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ క్రమంలో మిగ్‌జాం తుపాను వచ్చింది. భారీ వర్షాలు కురవడంతో జలాశయం నీటిమట్టం ఆశాజనకంగా పెరిగింది. దీంతో ఆయకట్టు రైతుల్లో సాగుపై భరోసా కలిగింది. మూడు జోన్ల పరిధిలో సుమారు 24,700 ఎకరాల ఆయకట్టు ఉంది. వానాకాలం సీజన్‌లో జలాలు సమృద్ధిగా అందుబాటులో ఉంటుండటంతో అన్ని జోన్లకు సాగునీటి సరఫరా జరుగుతుంది. యాసంగిలో జలాశయం ఇన్‌ఫ్లో తగ్గుతున్నందున ఏటా ఒక జోన్‌కు రొటేషన్ పద్ధతిలో నీళ్లు విడుదల చేస్తున్నారు. గతేడాది ఒకటో జోన్‌కు విడుదల చేయగా ఈ సారి రెండో జోన్ ఆయకట్టు వంతు వచ్చింది.



ఈ ఏడాది ప్రధాన ఎడమ కాలువ పరిధిలోని ఆర్డీ-8 (చర్ల మండలంలోని కుదునూరు) ఆర్డీ-19 (దుమ్ము గూడెం మండలం నడికుడి) వరకు సుమారు 7 వేల ఎకరాలకు నీరు అందనుంది. జలవనరుల శాఖ అధికారులు ఆయకట్టు రైతులతో ఇప్పటి వరకు సమావేశం ఏర్పాటు చేయలేదు. దీంతో కొందరు రైతులు వరి నార్లు పోయలేదు. ఎడమ కాలువకు చెందిన కొన్ని స్ట్రక్చర్లు శిథిలావస్థకు చేరడంతో నీటిపారుదల కష్టమవుతోంది. ఆరుతడి పంటలకు మాత్రమే అధికారికంగా నీరు విడుదల చేస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా వారబందీ విధానం అమలు చేస్తుండటంతో రైతులు నీళ్లు పొదుపుగా వాడుకుని వరినే సాగు చేస్తున్నారు. ఈ నెల 16న రైతులతో ఏర్పాటు చేయనున్న సమావేశంలో జలవనరుల శాఖ సాగునీటి ప్రణాళికపై మరింత స్పష్టత ఇవ్వనుంది.

## గుర్తింపు కార్డు లేకుంటే ఛార్జీ చెల్లించాల్సిందే!

# అందుబాటులోకి జీరో టికెట్



కరీంనగర్ :రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఈ విధానం ఈ నెల 9 నుంచి అమల్లోకి వచ్చింది. ఇప్పటి వరకు ఎలాంటి గురింపు కార్డు చూపించకున్నా టికెట్ జారీ చేయకుండా బస్సుల్లో ప్రయాణించే వెసులుబాటు ఉండేది. తాజాగా మహిళా ప్రయాణికులకు జీరో టికెట్‌ను ఇస్తున్నారు. కరీంనగర్ రీజియన్‌లో జీరో టికెట్‌ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. ఇందుకోసం టికెట్ జారీ చేసే పరికరాల్లోని సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. తద్వారా ఎంత మంది మహిళలు ప్రయాణించారు, ఎంత డబ్బులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంటుంది తదితర విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. ప్రయాణ సమయంలో మహిళలు ఆధార్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు.. ఏదో ఒకటి తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది. గుర్తింపు కార్డు లేకుంటే మాత్రం ఛార్జీ చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కరీంనగర్ రీజియన్‌లో మొదటి రోజు గుర్తింపు కార్డులు లేకున్నా ప్రయాణానికి అనుమతించాలని, మరోసారి గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని మహిళలకు చెప్పాలని ఆర్ఎం సుచరిత కండక్టర్లకు సూచించారు. జీరో టికెట్ అందుబాటులోకి తేవడంతో కరీంనగర్ బస్టాండ్‌లో అధికారులు బస్సుల్లో తనిఖీలు చేశారు.

# బీటీ రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన

నేరేడుచర్ల, జనవరి 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, రామగిరి నుండి ముసి ఒడ్డు తండ వరకు ఎస్టి కార్పోరేషన్ నుంచి ఒక కోటి 95 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేరేడుచర్ల జడ్పిటిసి రాపోలు నరసయ్య సర్పంచ్ బాదావత్ సైదమ్మ సైదా కలసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు నాయక్, మచ్చ శ్రీను, రవీందర్ రెడ్డి, శ్రీరాములు, వచ్యా, కిరణ్, కోటి, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ శాఖలో తగ్గిన లావాదేవీలు



పెద్దపల్లి: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో భూముల రిజిస్ట్రేషన్లు అంతంతమాత్రంగానే సాగడంతో ఆదాయం పడిపోయింది.. రూ.50 వేలకు మించి డబ్బు తీసుకెళ్తే తనిఖీల సమయంలో ఆధారాలు చూపాల్సి రావడం.. స్థిరాస్తి వ్యాపారుల్లో ఎక్కువ మందికి రాజకీయాలతో సంబంధం ఉండటంతో డబ్బును ఎన్నికల అవసరాలకు వాడుకోవాల్సిన పరిస్థితి ఉండటం.. తదితర కారణాలతో ఆదాయం తగ్గింది. కానీ అదే సమయంలో వివాహాలు, సంఘాల రిజిస్ట్రేషన్లు పెద్దఎత్తున సాగడంతో దస్తావేజుల నమోదు మాత్రం ఎక్కువగానే ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ ప్రధాన రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.350 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించారు. వీటిలో ఎన్నికల కోడ్‌కు ముందు ఆరు నెలల్లో 10,012 దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేయగా సుమారు రూ.180 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అక్టోబరు 1 నుంచి డిసెంబరు 3 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13,391 దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేయగా రూ.42.04 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ఎన్నికలు లేనప్పుడు ఇదే సమయంలో రెట్టింపు అంటే 30 వేల దస్తావేజులు నమోదయ్యేది.. రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. ఇంకా నాలుగు నెలల సమయంలో లక్ష్యం చేరాలంటే రూ.128 కోట్ల మేర ఆదాయాన్ని పొందాల్సి ఉంది. ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 55 తహసీల్ కార్యాలయాల్లో ధరణి స్లాట్ బుకింగ్‌లు 81 మాత్రమే జరిగాయని, వీటి విలువ రూ.30 కోట్ల మేరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రోజుకు ఒక కార్యాలయంలో గరిష్ఠంగా 3 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరగడానికి ఎన్నికల ప్రభావమే కారణమని అధికారులు చెబుతున్నారు. గతంలో ప్రతి తహసీల్ కార్యాలయంలో రోజుకు 15 వరకు క్రయవిక్రయాలు జరిగేవని పేర్కొన్నారు. భూములు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరుగా ఉంటుంది. మార్కెట్ విలువ ప్రకారం రుసుం కట్టే క్రయవిక్రయదారులు వాస్తవంగా జరిపే లావాదేవీలు మాత్రం రెట్టింపు కన్నా ఎక్కువ ఉంటాయి. నగదు రూపంలోనే చెల్లింపులు ఉంటాయి. స్థిరాస్తి వ్యాపారంలో నల్లధనం వినియోగం ఎక్కువగా ఉంటుంది. తనిఖీల సమయంలో ఆ నగదుకు లెక్కలు చెప్పడం ఇబ్బందికరమే. అందుకే ఎందుకైనా మంచిదని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లకు ఆసక్తి చూపరు. గ్రామ స్థాయి నాయకులు చాలా మంది స్థిరాస్తి వ్యాపారులుగా, బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రచారంపై దృష్టి పెట్టడంతో పాటు పార్టీలకు అవసరమైన డబ్బు వీరు ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో డబ్బు చెలామణి తగ్గి రిజిస్ట్రేషన్లపై ప్రభావం పడింది. ఎన్నికల సమయంలోనే వివాహాలు, శుభకార్యాలకు ముహూర్తాలు బాగుండటంతో అప్పటికే డబ్బు అవసరమైన చాలామంది లావాదేవీలు పూర్తి చేసుకున్నారు.


# ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం



సిరిసిల్ల: పంచాయతీల్లో నిధుల్లేక పనులు పడకేశాయి. చెత్త తరలించే ట్రాక్టర్లలో ఇంధనం నింపడానికి డబ్బుల్లేవు. గుప్పెడు బ్లీచింగ్ చల్లలేని పరిస్థితి ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులను ప్రభుత్వం తీసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి నిర్వహణకు ముందుగా నిధులు ఖర్చు చేసి బిల్లులు పెట్టాల్సి ఉంటుంది. వీటితోపాటు మన ఊరు - మన బడి, పల్లెప్రగతి పనులకు కూడా ప్రజాప్రతినిధులే ఖర్చు చేశారు. పనులు పూర్తయ్యాక ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించాలి. బిల్లులను కార్యదర్శులు ఖజానాకు అప్‌లోడ్ చేసిన తరవాత కార్యదర్శి, సర్పంచి సంయుక్తంగా సంతకం చేసి నిధులు తీసుకోవాల్సి ఉంటుంది. ఖజానాలో ఏడాదికి పైగా సరిపడా నిధుల్లేక సర్పంచులు, అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. పంచాయతీల్లో చిన్న సమస్యల పరిష్కారానికి ఉపయోగించే సాధారణ నిధులు (జనరల్ ఫండ్) సైతం లేక సర్పంచులు ఏమీ చేయలేకపోతున్నారు. పల్లె ప్రగతి, మన ఊరు- మన బడి వంటి పథకాల్లో వివిధ పనులకు చాలా మంది సర్పంచులు రూ.లక్షల్లో అప్పులు తెచ్చి పెట్టారు. వాటికి సంబంధించి బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనవరిలో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగుస్తుంది. ఈలోగా బకాయిలు చెల్లించాలి. లేకుంటే ఎన్నికల తర్వాత కొత్త, పాత వారికి మధ్య భేదాభిప్రాయాలతో పల్లెల్లో మరో పంచాయితీ మొదలయ్యే అవకాశం ఉంటుంది. జిల్లాలో 255 పంచాయతీలున్నాయి. జిల్లాకు 15వ ఆర్థిక సంఘం కింద 2022-23 సంవత్సరంలో రూ.10.36 కోట్లు, 2023-24లో రూ. 17.51 కోట్ల పనులు చేశారు. రెండు సంవత్సరాలకు సంబంధించి రూ.11 కోట్ల మేరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీల్లో పన్నుల వసూలులో జిల్లా రాష్ట్రంలో ముందు వరుసలో ఉంటుంది. ఇవన్నీ జమైన రెండు, మూడు నెలల్లోనే ఖాళీ అవుతున్నాయి. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటికి 15 శాతం చొప్పున, ఒప్పంద కార్మికులకు 30 శాతం, ఇతర అవసరాలకు 15 శాతం వెచ్చించాలి. ఆర్థిక సంఘం నిధులు మంచినీరు, పారిశుద్ధ్యం, మురుగుకాల్వలు, రహదారులు, ఇతర అవసరాలకు 50 శాతం చొప్పున ఖర్చు చేయాలి. సిరిసిల్ల నియోజకవర్గంలోని పంచాయతీలకు అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఉపాధి హామీ నిధులు కొంత మేరకు జమయ్యాయి. వేములవాడ నియోజకవర్గంతోపాటు బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాలకు ఏడాదిగా పెండింగ్‌లోనే ఉన్నాయి. మన ఊరు - మన బడిలో మా గ్రామ పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగదులు నిర్మించాం. అలాగే పల్లెప్రగతిలో భాగంగా క్రీడా ప్రాంగణం, బృహత్‌పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశాం. వీటన్నింటికీ రికార్డులు తయారు చేసి 11 నెలలు గడుస్తుంది. ఇప్పటికీ రూపాయి విడుదల కాలేదు. పనులు ప్రారంభించకపోతే వెంటనే చేయాలని అధికారులు ఒత్తిడి చేశారు. తీరా పనులు పూర్తయ్యాక బిల్లుల కోసం తిప్పుకొంటున్నారు. మా గ్రామంలోని పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మైనర్, మేజర్ పనులు చేశాం. వీటితోపాటు క్రీడా ప్రాంగణం కోసం ఎనిమిది గుంటల విస్తీర్ణంలో మట్టితో చదును చేశాం. ఈ పనులను పరిశీలించిన అధికారులు ఎంబీ రికార్డు చేయమంటే చేయడం లేదు. రూ.13 లక్షలు అప్పు చేసి పనులు చేపట్టాం.

# ప్రత్యేక సన్నద్ధతతోనే ఫలితాలు పదింతలు

పాల్వంచ : మన్యం జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడేనికి ఏటా పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఆశించిన స్థానం దక్కడం లేదు. ఈ క్రమంలో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంది. సిలబస్ పూర్తి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల స్థితిగతులపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. కానీ స్థానికంగా ఇప్పటి వరకు ఇలాంటి కార్యాచరణ వంటిదేమీ ప్రారంభం కాలేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. ఈ ఏడాదీ వార్షిక ఫలితాలపై సన్నద్ధత లేమి ప్రభావం పడే అవకాశాలున్నాయి. కనీసం సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలనీ, అరకొర బోధన సమస్య తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు. విద్యాశాఖ నిర్ణయం ప్రకారం జనవరి 10వ తేదీ నాటికి సిలబస్ పూర్తి చేయాలి. నవంబరు 1వ తేదీ నుంచి ఉదయం, సాయంత్రం పునఃశ్చరణ తరగతులు ప్రారంభించాలి. పదోన్నతులపై ఇటీవల పలువురు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు కొత్తగా చేరాల్సిన విద్యాలయాలకు తరలివెళ్లారు. మరికొందరు ఇంకా బదిలీ కాలేదు. ఈ తరుణంలో 'మార్చి-2024' పది వార్షిక పరీక్షల సన్నద్ధతపై ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత రెండేళ్లుగా పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 29వ స్థానంతో సరిపెట్టుకోవాల్సిన వచ్చింది. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి.. వెనుకబడిన వారిని ప్రత్యేక తరగతుల్లో మెరుగయ్యేలా బోధన చేపట్టాలి. ఇందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలి. చాలాచోట్ల గణితం, సాంఘికశాస్త్రం, ఆంగ్లం, జీవశాస్త్రం సబ్జెక్టుల ఉపాధ్యాయుల్లేక బోధనాపరమైన అంశాల్లో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రస్థాయిలో రూపొందించిన 'లక్ష్య' కార్యక్రమంపై మిగతా ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేస్తూ సరిపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ పూర్తిస్థాయి సన్నద్ధతపై చొరవచూపాలని హెచ్.ఎం.లు కోరుతున్నారు.



# ప్రజలతో ఉండండి.. సమస్యలు పరిష్కరించండి: తుమ్మల

ఖమ్మం: హైదరాబాద్‌లోని నూతన సచివాలయంలోని 27, 28, 29 ఛాంబర్లలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావుబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుమ్మల ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పొరేటరు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. తన విజయం కోసం కృషిచేసిన వారికి అభినందనలు తెలిపారు. అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష లేకుండా చూస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కబ్జాలు లేని నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి చెప్పారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, మాలోతు రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, తుమ్మల యుగంధర్, సాధు రమేశ్‌రెడ్డి, బసవపున్నయ్య, తుపాకుల యలగొండ స్వామి, నల్లమల వెంకటేశ్వరరావు, ఏలూరి శ్రీనివాసరావు, సాధిక్ అలీ, శెట్టి రంగారావు తదితరులు తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. సమీక్షలో కమర్తపు మురళి, చావా నారాయణరావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, యర్రం బాలగంగాధర్ తిలక్, మలీదు జగన్, రావూరి సైదుబాబు, కల్వకుంట్ల గోపాల్, పండు, దుంపల రవి, జంగం భాస్కర్, నాగుల్‌మీరా, ముస్తాఫా, ముఖ్తార్, శేషగిరి పాల్గొన్నారు.



# కొరవడిన పర్యవేక్షణ

చిత్తూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చెక్‌పోస్టులు(తనిఖీ కేంద్రాలు) కీలకం.. వీటి ద్వారా ఏటా రూ.కోట్ల ఆదాయం సమకూరుతోంది.. అలాంటి వాటిల్లో నిఘా కొరవడింది.. మొత్తం 27 చెక్‌పోస్టుల ద్వారా వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల తరలింపుపై సెస్ వసూలు చేస్తుంటారు.. వీటి మీదుగా నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి.. సిబ్బంది వాటిని ఆపి రవాణా అవుతున్న ఉత్పత్తులు, వాటి విలువను బేరీజు వేసి సెస్ మొత్తాన్ని చెల్లించకపోతే వసూలు చేయాలి.. ఇంతటి కీలకమైన చెక్‌పోస్టులపై నిఘా కొరవడింది.ప్రస్తుతం జిల్లాలో మార్కెటింగ్ శాఖ పరిధిలో అమలవుతున్న విధానంలో కేంద్రాల్లో సిబ్బంది చెప్పిందే లెక్క తప్ప.. ఇతర తనిఖీ మార్గాలు లేవు. నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు), వాటి అనుసంధానం ద్వారా ఆయా మార్గాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు, చెక్‌పోస్టుల వద్ద ఆగుతున్నవి ఎన్ని? వాటి నుంచి రుసుములు వసూలు, సిబ్బంది పనితీరు తదితర ప్రక్రియలను అధికారులు నేరుగా చూసే వీలుంటుంది. తద్వారా లోపాలు, అక్రమాలు అరికట్టవచ్చు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు జిల్లా సరిహద్దు కావడంతో పెద్దఎత్తున పంట ఉత్పత్తులు రవాణా అవుతుంటాయి. కొందరు దీన్ని ఆసరాగా చేసుకుని సెస్ చెల్లించకుండానే అడ్డదారుల్లో తరలిస్తుం టారు. ఇలాంటి సమయాల్లో చెక్‌పోస్టుల సిబ్బంది అడ్డుకుని సెస్ కట్టించుకోవాలి.



కాగాఆయా చెక్‌పోస్టుల పరిధిలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూమార్కెట్ కమిటీలఆదాయానికి గండి కొడుతున్నారనే బహిరంగఆరోపణలు ఉన్నాయి. మార్కెట్ కమిటీల చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలుఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు.ఏళ్లుగాదస్త్రాల్లోనే ఉంది తప్ప అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వందృష్టి సారించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నిఘా నేత్రాలుఏర్పాటు చేస్తే మార్కెట్ కమిటీలకు ఆదాయం పెరగనుంది. అదే సమయంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసే వీలుంది.

# ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..?

చిత్తూరు : చిత్తూరు ప్రభుత్వాసుపత్రి జిల్లావ్యాప్తంగా ఎంతో మందికి పురుడు పోసింది.. విపత్కర సయయాల్లో ఎందరో ప్రాణాలు కాపాడింది.. జిల్లా నలుమూలల్లోని ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందించి ఎంతో గుర్తింపు పొందింది.. అలాంటి ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ప్రభుత్వానికా..? లేక అపోలో సంస్థకా..? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది.. దీనిపై గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోన్న మంతనాలపై సర్వత్రా చర్చనీయాంశమైంది. 2015-16లో ప్రభుత్వాసుపత్రిని అపోలో సంస్థకు మూడేళ్ల ఒప్పందం ప్రాతిపదికన ఇచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే ఆ ఒప్పందాన్ని 33 సంవత్సరాలకు పెంచారు. అప్పటి నుంచే ప్రభుత్వాసు పత్రిపై అక్కడి వైద్యాధికారులు, సిబ్బంది పట్టు పూర్తిగా కోల్పోయారు. చివరకు ప్రభుత్వ వైద్యులు, అధికారులు సైతం అపోలో సంస్థకే సహకరించే పరిస్థితి. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం అపోలో గూటికే చేరాలనే కారణంతో ఏటా ప్రభుత్వాసుపత్రి ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నా ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేకపోయారు. ఆయా అధికారుల తీరుతో వందల్లో ఉన్న ప్రభుత్వ వైద్యుల సంఖ్య ప్రస్తుతం పదుల్లోకి చేరింది. ఇద్దరి మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదనేది బహిరంగ సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో గత నెలలో ఉన్నతాధికారుల ఆదేశాలతో త్రిసభ్య కమిటీ ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన విషయం విదితమే. ఆ సమయంలో ప్రభుత్వ-అపోలో ఆస్పత్రిలో ఎన్నో లోపాలు ఉన్నట్లు సదరు కమిటీ గుర్తించింది. రక్తపరీక్ష ల్యాబ్‌లలో థైరాయిడ్, డెంగీ, మరికొన్ని పరీక్షలు చేయడం లేదని నిర్ధరించారు. ఖరీదైన యంత్రాలు ఉన్నా వినియోగించట్లేదని, వాటి మరమ్మతులూ చేయట్లేదని తేలింది. ఉన్నతాధికారులకు నివేదించి మార్పు తెస్తామని బృంద సభ్యులు వివరించారు. ఆ సమయంలో ప్రభుత్వాసుపత్రిపై ఒక్కరికే పెత్తనం ఉండేలా చూడాలని అపోలో కమిటీకి విన్నవించింది. ఈ విషయం ఆనోటా, ఈనోటా పడడంతో జిల్లా వాసుల్లో ఆందోళన నెలకొంది. ఎన్నో ఏళ్ల



నుంచి ప్రజలకు సేవలు అందించిన ఆస్పత్రి అపోలో సంస్థకు వెళ్తే ఉచిత వైద్యం అందని ద్రాక్షేనని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల విజయవాడలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..? అనే చర్చ రావడం..డిసెంబరులో అపోలో సంస్థ పెద్దలు వస్తే మళ్లీ చర్చించాలని నిర్ణయించడంతో ప్రభుత్వాసుపత్రి ఉద్యోగులతో పాటు జిల్లా వాసుల్లో చర్చ నెలకొంది. గుట్టుచప్పుడు కాకుండా మంతనాలు..?: ప్రభుత్వాసుపత్రిని పూర్తిగా అపోలో సంస్థకే కట్టబెట్టాలని రహస్యంగా మంతనాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్ణయాన్ని ఒకట్రెండు వారాల్లో ప్రకటించే అవకాశాలు ఉందని తెలిసింది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వాసుపత్రిలోని అధికారులు, సిబ్బందిలో కలవరం ఒపింది. ఆస్పత్రిని అపోలోకు కట్టబెడితే.. ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలకు ఉచిత వైద్య సేవలు సైతం ఇకపై ప్రశ్నార్థకమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉచిత వైద్య సేవలు అవసరమైతే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళనా లేకపోలేదు. ఏళ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి ప్రైవేటు పరమవుతున్నా.. ఏ ఒక్కరూ గొంతెత్తకపోవడం బాధాకరమని ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి.

# అంగన్‌వాడీల ఆగ్రహ జ్వాల



కాకినాడ:అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి, సచివాలయ ఉద్యోగులతో నిర్వహించడంపై అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గళమెత్తారు. జగన్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, అణిచివేతలకు పాల్పడినా.. సమ్మె ఆపేది లేదన్నారు. మూడురోజులుగా ధర్నాచౌక్ వద్ద నిరసన శిబిరం నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి ప్రదర్శనగా జడ్పీ కార్యాలయానికి చేరుకుని, ఆందోళన చేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో తాళాలు పగులగొట్టించడం సిగ్గు చేటన్నారు. విలువైన వస్తువులు పోతే ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జడ్పీ సీఈవో ఏ.రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీకి సంతాపం తెలిపారు.తెదేపా, జనసేన, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. జనసేన పీఏసీ సభ్యుడు, కాకినాడ గ్రామీణ ఇన్‌ఛార్జి పంతం నానాజీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్(బాబీ), తదితరులు సంఘీభావం తెలిపారు.

# ఈ ముప్పు.. సర్కారుదే ఆ తప్పు!



రాజమహేంద్రవరం: సాగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి కృషిచేస్తున్నామంటూ ముఖ్యమంత్రి మొదలు ఎమ్మెల్యేల వరకు ప్రకటనలు గుప్పిస్తుంటారు..క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పరిస్థితి కనిపించదు. తుపాను వస్తోందని హెచ్చరికలు మాత్రం చేసుంటారు.. రైతులు నష్టపోకుండా ముందస్తు కార్యాచరణ కానరాదు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నీటి వనరుల నిర్వహణపై నిర్లక్ష్యం చూపడంతో రైతులకు వేదన తప్పడంలేదు. డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉండటంతో ఇటీవల తుపానుతో పొలాలను ముంచేసిన నీరు నేటికీ దిగక పంటలను కోల్పోవాల్సి వచ్చింది.మిగ్‌జాం తుపానుతో కురిసిన భారీ వర్షాలకు లక్షల ఎకరాల్లోని వరి చేలు ముంపునకు గురై తటాకాలను తలపించడం అందరినీ కలచివేసింది. కొన్ని చోట్ల 20 రోజుల వరకు నీరు లాగే పరిస్థితి లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 1047 ప్రధాన, మధ్య, చిన్న తరహా, రెవెన్యూ డ్రెయిన్లు 2,826 కి.మీ పొడవున ఉన్నాయి. పూడిక పేరుకుపోవడానికి తోడు ఆక్రమణలతో ముంపు నీరు ముందుకు పారడంలేదు. దీంతో డ్రెయిన్లలోని నీరంతా పొలాల్లోకి విరుచుకుపడ్డంతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. గోదావరి తూర్పు డెల్టా పరిధిలో 691, మధ్య డెల్టాలో 3,149, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ పరిధిలో 126 ఆక్రమణలను గతంలోనే గుర్తించినా చర్యలు తీసుకోలేదు. చింతలమోరి-కేశవ దాసుపాలెం సరిహద్దు నుంచి కరవాక వరకు 23 కి.మీ. మేర విస్తరించిన శంకరగుప్తం మేజరు కాలువ నిర్లక్ష్యానికి గురైంది. దీనిలోకి పొన్నమండ- 1, 2, కూనవరం, పేములకాలువ, కత్తిమండ, వేపచెట్టు (మీడియం డ్రెయిను), అంతర్వేది-1 మైనరు డ్రెయిన్ల నుంచి 40 వేల ఎకరాలకు చెందిన మురుగు నీరు చేరి కరవాక వద్ద వైనతేయ నదిలో కలుస్తుంది. ప్రస్తుతం తిరిగి డ్రెయిన్‌లోకే చేరుతున్నాయి. వందల ఎకరాల్లోని కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. ఏటా చేలు ముంపునకు గురవుతున్నాయి. కేశనపల్లి నుంచి చింతలమోరి-కేశవదాసుపాలెం సరిహద్దు వరకు 16.4 కి.మీ. డ్రెడ్జింగ్ చేయాల్సి ఉంది. రూ.12 కోట్లతో ప్రతిపాదనలు వెళ్లినా మోక్షం లేదు.

# గుంతలు పూడ్చి జనసైనికుల నిరసన

సామర్లకోట:సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి హెచ్చరించారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి దుస్థితిపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. గుంతలు పూడ్చుదాం.. ప్రాణాలకు కాపాడుదాం.. అనే కార్యక్రమాన్ని జనసేన నాయకులు నిర్వహించారు. మండలంలోని వీకే రాయపురం నుంచి మాధవపట్నం వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి గుంతలు పూడ్చి నిరసన తెలియజేశారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని



రామస్వామి పేర్కొన్నారు. సుంకర కృష్ణవేణి, పిట్టా జానకి రామయ్య, పెంకే వెంకటలక్ష్మి, పిల్లా శ్రీను, పన్నీరు వెంకటేశ్వరరావు, మంచెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఔషధశాలగా భారత్

పొన్నూరు,:దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందడంతోపాటు ప్రపంచ దేశాలకు భారతదేశం ఔషధశాలగా పేరొందుతోందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే అన్నారు.చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ ప్రాక్టీసెస్ ఇన్నోవేషన్ ఇన్ గ్లోబల్ హెల్త్‌కేర్ అనే అంశంపై మూడు రోజులు జరిగే అంతర్జాతీయ సదస్సునుప్రారంభించారు. ఈ సదస్సును కొలాబరేటివ్ బ్లెండింగ్ ఆఫ్ ఐడియాస్ అండ్ ఇన్‌సైట్స్ టు ఎంపవర్ ఫార్మాసిస్ట్స్ టువర్డ్స్ ఏ హెల్తియర్ వరల్డ్ అనే ఇతివృత్తంతో నిర్వహించగా ఆయన మాట్లాడారు. కరోనా అనంతరం ఫార్మారంగానికి మరింత ప్రాధాన్యం పెరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి యూఎస్ఏలోని థింక్ రోమన్ వెంచర్స్, అవెండా ఇన్నోవేషన్స్ ఎండీ డాక్టర్ అశ్విని ధార్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మానవ శరీరంలో చోటు చేసుకుంటున్న

అనేక రుగ్మతల నివారణకు సమర్థమైన ఔషధం అందించాల్సిన బాధ్యత




ఫార్మాసిస్టులదేనన్నారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ చంద్రశేఖర్, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు, వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 1000మందికి పైగా హాజరయ్యారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి



తెనాలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఒక హామీ ఇచ్చి, తరవాత మరొకటి చేస్తున్నారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయనతెనాలిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల నిరసనకు మద్దతు తెలిపి మాట్లాడారు. వారితో కూర్చొని మాట్లాడితే పరిష్కారమయ్యే సమస్యలకు కూడా ఘర్షణ వాతావరణానికి తెరదీశారన్నారు. రాజధాని అమరావతి రైతులతో కూడా ఇలానే వ్యవహరించారని మండిపడ్డారు. ఘర్షణ అంటే సీఎంకు ఇష్టమని, అంగన్‌వాడీల సమస్యలపై కూడా బటన్ నొక్కితే సరిపోయేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంగన్‌వాడీలు క్షేత్ర స్థాయిలో అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. అలాంటి వారిని రోడ్డెక్కెలా చేయడం దురదృష్టకరమన్నారు. పొరుగు రాష్ట్రంలో ఇస్తున్న వేతనాలు ఇవ్వాలని వారు కోరడంలో న్యాయముందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జనసేన పార్టీ నేత పవన్‌కల్యాణ్ అంగన్‌వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించారని, అండగా ఉంటామని తెలిపారు. తెదేపా, జనసేన ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆర్థిక అంశాలను సామరస్యంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనకు ఆయన సంఘీభావం తెలిపారు.

# పగలు రెక్కీ... రాత్రి చోరీలు



తెనాలి: పగటి సమయంలో ద్విచక్ర వాహనంపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి, అనువుగా ఉన్న దుకాణాలను గుర్తించి రాత్రి సమయంలో చోరీలు చేస్తున్న బృందాన్ని తెనాలి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్లో గురువారం సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. హొటల్‌లో పని చేస్తూ ఉండే గుంటూరుకు చెందిన బాలుడు, ఆటో డ్రైవర్ భవానీశంకర్, డిగ్రీ విద్యార్థులైన అనిల్‌కుమార్, చైతన్య చెడు అలవాట్లకు బానిసలుగా మారారు. ఈ క్రమంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. సులువుగా నగదు సంపాదించేందుకు చోరీలు మొదలు పెట్టారు. బాలుడు ఇటీవల నందివెలుగు కూడలిలోని హొటల్‌లో పనికి కుదిరాడు. మిగిలిన ముగ్గురు కూడా అక్కడకు చేరి పగలు పరిసరాల్లో రెక్కీ చేసి, రాత్రి సమయంలో దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీలు చేయడం ప్రారంభించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే నందివెలుగు, కొలకలూరు, ఖాజీపేట, సంగంజాగర్లమూడి గ్రామాల్లోని ఆరు దుకాణాల నుంచి అల్యూమినియం వంట సామగ్రి, నూనె డబ్బాలు, బియ్యం బస్తాలు, ఇతర వస్తువులు దొంగిలించారు. వరుసగా చోరీలు జరుగుతుండటంతో నిఘా ఉంచిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2 లక్షల విలువైన వస్తువులను, చోరీలకు ఉపయోగించిన ఆటో, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని జువైనల్ హోంకు తరలించారు. మిగిలిన ముగ్గురిని న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. బాలుడిపై గుంటూరులోనూ పోలీసులకు ఫిర్యాదులు ఉన్నాయి. భవానీశంకర్, అనిల్‌కుమార్‌లపై పెదకాకాని, నల్లపాడు పోలీస్ స్టేషన్లలో చోరీల కేసులు ఉన్నాయి.

# కొత్తది వేయరు.. ఉన్నది బాగు చేయరు!

తెనాలి:విజయవాడ-తెనాలి మార్గంలో, పట్టణ శివారు కఠెవరం గ్రామం నుంచి తెనాలి వరకు సుమారు కిలోమీటన్నర రోడ్డు గుంతలతో అత్యంత అధ్వానంగా ఉంది. అటు నుంచి ఇటు ఆటోనగర్ నుంచి తెనాలి వైకుంఠపురం వరకు ప్రతిపాదిత నాలుగు వరుసల రోడ్డులో ఇదొక భాగం. వైకుంఠపురం నుంచి తెనాలి బస్టాండ్ సమీపం వరకు రోడ్డు పూర్తి కాగా, అక్కడి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. బస్టాండ్ వద్ద నుంచి ఆటోనగర్ వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు రూ.46 కోట్ల అంచనాలతో 2018వ సంవత్సరంలో మొదలై నేటికీ పూర్తి కాలేదు. ఆ విషయం అటుంచితే ఎలాగూ కొత్త రోడ్డు వేస్తున్నామన్న భావనతో మరమ్మతులూ చేపట్ట లేదు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత నాలుగున్నర సంవత్సరాలుగా చిన్న చిన్న గుంతలను కూడా పూడ్చక పోవడంతో, అవన్నీ అగాధాలుగా మారాయి. విజయవాడ, మంగళగిరి, దుగ్గిరాల నుంచి తెనాలి మీదుగా వేమూరు, పొన్నూరు, రేపల్లె నియోజకవర్గాలకు రాకపోకలు సాగించడానికి ఈ మార్గమే కీలకం. సాధారణ వాహనాలతో పాటు వివిధ మిల్లులు, ఇతర వాణిజ్యాలకు సంబంధించిన భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ క్రమంలో కఠెవరం నుంచి తెనాలి వైపు వచ్చే మార్గం అత్యంత అధ్వానంగా మారింది. దీనితో కొంత వరకు బాగున్న రెండో మార్గం (తెనాలి-కఠెవరం) మీదే అంటే ఒక వైపే రాకపోకలు సాగుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు కొన్ని నెలల



కిందట కొన్ని గుంతల్లో డస్ట్ తోలించారు. వాటి ఫలితం కొద్ది రోజులే నిలిచింది. ఈ క్రమంలో నవంబరు 18న ఈ రోడ్డులోనే ఒకే వైపు ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఢీకొని తెనాలి పట్టణ వాసి ఒకరు, గుంటూరు నివాసి మరొకరు ప్రాణాలు విడిచారు. అదే విధంగా అదే నెల 24న ఈ రోడ్డుమీద గుంత వల్ల వాహనం అదుపు తప్పి, ప్రమాదానికి గురై తెనాలి మండలం నిత్యం రద్దీ మార్గంలో కళ్ల ముందు కనిపిస్తున్న ఈ గుంతల వద్దే కొద్ది రోజుల కిందట తెదేపా-జనసేన నాయకులు ఉమ్మడిగా, భాజపా శ్రేణులు మరో మారు సత్వరం మరమ్మతులు చేయించాలంటూ నిరసన తెలిపారు. మరింత నష్టం జరగక ముందే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది.

## సామూహిక ఆత్మహత్యలపై వారణాసి పోలీసులు విచారణ

మండపేట: మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య, ఇద్దరు కుమారులు ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ఆ రాష్ట్రంలోని వారణాసి దశాసోమేద్ స్టేషన్ పోలీసులు స్థానికంగా విచారణ చేపట్టారు. తొలుత మండపేట పట్టణ పోలీస్టేషనుకు చేరుకొని ఇక్కడి సిబ్బంది సహకారంతో కొండబాబు కుటుంబం నివాసం ఉండే సత్యశ్రీ రోడ్డులోని ఇంటి వద్దకు వెళ్లి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం సూసైడ్ నోట్‌లో రాసిన విధంగా కుమారులు పని చేసిన సెకండ్ హ్యాండ్ వాహనాలు విక్రయించే దుకాణాలకు వెళ్లగా సంబంధిత యజమానులు పరారీలో ఉన్నారు. అనంతరం తాపేశ్వరంలో ఉంటున్న దుకాణంలో పని చేసిన మహిళ ఇంటికి వెళ్లగా

తాళం వేసి కనిపించింది. చేతి రాత ఆధారంగా కొన్ని బ్యాంకు దస్త్రాలను వారు పరిశీలన చేయనున్నట్లు తెలిసింది. శనివారం కూడా విచారణ కొనసాగుతుందని దశాసోమేద్ ఎస్సై బిపిన్‌పాండే తెలిపారు. ఆయనతోపాటు మరో కానిస్టేబుల్, పట్టణ ఎస్సై కోన అప్పారావు, సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## శబరిమల ఏర్పాట్లపై సర్వత్రా విమర్శలు..

# ప్రభుత్వానికి కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు..




ఓవైపు శరణు ఘోష మరోవైపు భక్తుల అరిగోస.. గతంలో ఎన్నడూలేని విధంగా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతంగా క్యూలైన్‌లో భక్తులు నిరీక్షిస్తున్నారు. రోజుకు 80 వేల నుంచి లక్ష వరకూ భక్తులు వస్తుండటంతో దర్శనానికి సమయం 18 నుంచి 24 గంటల పడుతోంది. భక్తుల రద్దీ అంతకంతకూ పెరుగుతోంది. కొండ కింద పంబ నుంచి సన్నిధానం వరకు క్యూలైన్లు కిక్కిరిసిపోతున్నాయి. ఘాట్ రోడ్డులో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులకు తలెత్తున్న ఇబ్బందులపై కేరళ హైకోర్టు దేవస్థానం బెంచ్ సుమోటో కేసును స్వీకరించింది. మండలం, మకరజ్యోతి కాలంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వెంటనే స్పందించిన సర్కార్ ఉన్నపళంగా బందోబస్తు కోసం జిల్లాల నుంచి పోలీస్ బలగాలను తరలిస్తున్నారు. డ్రోన్ల సహాయంతో ఎక్కడికక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు చేపడుతున్నారు. రద్దీని క్రమబద్ధీకరించేలా చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో కేరళ సర్కార్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పినరయి సర్కార్ తీరుపై విమర్శలు చేస్తున్నాయి. సరైన ఏర్పాట్లు చేయడం లేదని ఆరోపిస్తున్నాయి.

## చెరకు రసం నుండి బీ గ్రేడ్ బెల్లం, ఇథనాల్ తయారీపై

# నిషేధం ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం



చెరకు రసం నుండి ఇథనాల్ తయారీపై నిషేధాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇథనాల్ ఉత్పత్తిలో చెరకు రసం, బి-భారీ బెల్లం వాడకాన్ని కొనసాగిస్తామని ఆహార మంత్రిత్వ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీని కారణంగా 2023-24లో గ్రీన్ ఫ్యూయల్ ఇథనాల్ ఉత్పత్తిలో ఎలాంటి తగ్గుదల ఉండదని స్పష్టం చేసింది. అలాగే సరఫరాకు అంతరాయం ఉండదని కేంద్ర పేర్కొంది. గతంలో ఇథనాల్ ఉత్పత్తిలో చెరుకు రసం వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం,చక్కెర సిరప్ వాడకాన్ని డిసెంబర్ 7 న ప్రభుత్వం నిషేధించింది. దేశీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరగడం, నిరంతరాయంగా సరఫరా అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు కూడా ప్రతి డిస్టిలరీకి ఉత్పత్తి లక్ష్యాలను మళ్లీ జారీ చేస్తాయి. దీని తర్వాత, కంపెనీలు తమ నిర్ణయాన్ని ఆహార మంత్రిత్వ శాఖకు కూడా తెలియజేయాలి. అంతేకాకుండా, చక్కెర మిల్లులు, డిస్టిలరీలు కూడా ఉత్పత్తి సమాచారాన్ని అందించాలి. అలాగే, ఆహార మంత్రిత్వ శాఖకొత్త సూచనల ప్రకారం, స్పిరిట్స్, మద్యం తయారీలో చెరుకు రసం, భారీ బెల్లం ఉపయోగించరాదు. అన్ని బెల్లం ఆధారిత డిస్టిలరీలు ఇథనాల్‌ను తయారు చేయడానికి సి-హెవీ బెల్లాన్ని ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జరిగిన మంత్రుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. చెరుకు రసం, బి హెవీ బెల్లం వాడకంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇథనాల్ వినియోగానికి 17 లక్షల టన్నుల చక్కెరను వినియోగించనున్నారు. నిషేధానికి ముందు, ఇథనాల్ ఉత్పత్తిలో 6 లక్షల టన్నుల చక్కెరను ఉపయోగించారు. దేశంలో చక్కెర ఉత్పత్తి దాదాపు 33 మిలియన్ టన్నులకు తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి 3.73 కోట్ల టన్నులు. చెరకు రసం నుంచి ఇథనాల్ తయారీపై నిషేధం విధించడం వల్ల చక్కెర మిల్లుల సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని చక్కెర కంపెనీల సంస్థ %ఖాహీూ% పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల రూ.15,000 కోట్ల పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయి. అలాగే, ఆకస్మిక నిషేధం చెరకు రైతులకు చెల్లింపులలో జాప్యానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, చెరకు రసంతో ఇథనాల్ తయారీపై నిషేధం విధించిన తర్వాత చక్కెర, ఇథనాల్‌కు సంబంధించిన స్టాక్స్‌లో భారీ పతనం కనిపించింది.

## భారతీయులకు వీసా


# నిబంధనలను సడలించిన మరో దేశం..



ఇప్పటికే శ్రీలంక, మలేషియా వంటి అనేక దేశాలు భారతీయులకు వీసా ఫ్రీ ని ప్రకటించగా.. తాజాగా మరో దేశం భారతీయులకు వీసా నిబంధనలను తొలగిస్తున్నట్లు ప్రకటించింది . ఇరాన్ తాజాగా భారత్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్‌తో సహా మొత్తం 33 దేశాలకు వీసా నిబంధనలను తొలగిస్తున్నట్లు గురువారం తెలిపింది. ఇరాన్ పర్యాటక మంత్రిత్వ శాఖ ఓపెన్-డోర్ పాలసీ గురించి ప్రస్తావిస్తూ.. ప్రపంచంలోని వివిధ దేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలనేది తమ ప్రభుత్వం ఆలోచన అని.. ఈ వీసా నిబంధనల సడలింపు ప్రపంచానికి ఇరాన్ సంకల్పాన్ని తెలియజేస్తుందని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు 33 దేశాలకు వీసా నిబంధనలు సడలించడంతో.. ఇరాన్ దేశం వెళ్లాలంటే వీసా పొందాల్సిన అవసరం లేని దేశాల సంఖ్య మొత్తం 45 కు చేరుకున్నాయి. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ , ఖతార్ పౌరులకు వీసా నిబంధనలను ఇప్పటికే సడలించగా.. అందించిన దేశాల జాబితాలో లెబనాన్, ట్యునీషియా, భారతదేశంలతో పాటు అనేక మధ్య ఆసియా, ఆఫ్రికన్ దేశాలు, ఇతర దేశాలున్నాయని వార్తా సంస్థ తెలిపింది. అదే విధంగా రష్యన్‌ల బృందంగా ఇరాన్ ను సందర్శించాలనుకుంటే మాత్రమే ఈ వీసా నిబంధనల్లో మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే డిసెంబర్ 1 నుండి భారతీయ పౌరులకు వీసా నిబంధనలను రద్దు చేసినట్లు మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం తెలిపారు. ఆదివారం పుత్రజయలో జరిగిన తన పీపుల్స్ జస్టిస్ పార్టీ వార్షిక కాంగ్రెస్ సభలో ప్రధాని అన్వర్ మాట్లాడుతూ భారతీయ పౌరులతో పాటు చైనీయులు కూడా 30 రోజుల వరకు వీసా రహితంగా తమ దేశంలో ఉండవచ్చని చెప్పారు. థాయ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన ప్రకారం భారతీయులు నవంబర్ 10, 2023 నుండి మే 10, 2024 వరకు వీసా లేకుండా థాయ్‌లాండ్‌కు వెళ్లడానికి అనుమతినిచ్చింది. భారతీయులు కూడా వీసా లేకుండా గరిష్ఠంగా 30 రోజులు ఉండవచ్చు అని ప్రకటించారు. శ్రీలంకలో భారతీయులు మార్చి 31, 2024 వరకు వీసా లేకుండా వెళ్లవచ్చు అన్న సంగతి తెలిసిందే..

## పాకిస్తాన్‌లో పుట్టుకొచ్చిన కొత్త ఉగ్ర సంస్థ..

# పోలీసులే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు .. ఐదుగురు మృతి



పాకిస్థాన్‌లో మళ్ళీ ఉగ్రవాదులు పంజా విసిరారు. పాక్ వాయువ్య ప్రాంతంలోని ప్రాంతీయ పోలీసు ప్రధాన కార్యాలయంపై ముష్కరులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పోలీసులు మరణించగా, ముగ్గురు గాయపడినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం కూడా ఇదే ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు 23 మంది సైనికులు మరణించారు. ఈ దాడి జరిగిన పోలీసు లైన్ ఖైబర్ పఖ్తుంక్వాలోని ట్యాంక్ జిల్లాలో ఉంది. దీంతో పాటు చెక్ పోస్ట్‌పై ఉగ్రవాదుల దాడిలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు సమాచారం. పీటీఐ ప్రకారం ట్యాంక్ జిల్లా పోలీసు అధికారి ఇఫ్తికార్ షా చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక ఉగ్రవాది ఆత్మాహుతి దాడి చేసినట్లు.. బాంబుతో తనను తాను పేల్చుకోవడంతో ఈ దాడి జరిగిందని చెప్పారు. పేలుడు జరిగిన వెంటనే పోలీసులు స్పందించి ఆ మొత్తం ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికి గురించి హెచ్చరించామని, పోలీసు లైన్‌లో ఉన్న సైనికులందరినీ సురక్షితంగా తరలించామని పేర్కొన్నారు. లేదంటే ఈ దాడి మరింత పెద్దదిగా జరిగి ఉండేదని అధికారి తెలిపారు. పోలీస్ లైన్లపై దాడికి కొత్త ఉగ్రవాద సంస్థ 'అన్సారుల్ జిహాద్' బాధ్యత వహించిందని పోలీసు అధికారి తెలిపారు. ప్రస్తుతం మిగిలిన ఉగ్రవాదుల కోసం పోలీసులు ఆ ప్రాంతమంతా గాలింపు చర్యలు చేపట్టారు. దాడిలో గాయపడిన పోలీసులను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. మూడు రోజుల క్రితంవాయువ్య పాకిస్థాన్‌లో తీవ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో కనీసం 23 మంది సైనికులు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రీక్-ఏ-జిహాద్ పాకిస్థాన్ (టీజేపీ) ప్రకటించింది. తెహ్రీక్-ఎ-జిహాద్ అనేది పాకిస్తాన్‌లోని నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్‌తో ముడిపడి ఉన్న కొత్త ఉగ్రవాద సంస్థ. నవంబర్ 4న లాహోర్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ మియాన్‌వలీ ట్రైనింగ్ ఎయిర్ బేస్‌పై కూడా టీజేపీ ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో స్థావరంలో ఉన్న మూడు యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయి. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో అనేక ఉగ్రదాడులు జరుగుతున్నాయి. పాక్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని చాలా వరకు దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే.

## సముద్రంలో విదేశీ నౌక హైజాక్..

# రంగంలోకి భారత నేవీ




ఐరోపా ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌకఅరేబియా సముద్రంలో హైజాకకు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళంఅప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. "డిసెంబరు 14 రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ (%ఖఖమీూ%) పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది" అని నేవీ తెలిపింది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు. నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, ఈ తెల్లవారుజామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను అడ్డగించినట్లు నేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు (సముద్రపు దొంగలు) నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

# దేశంలోనే అతిపెద్దదిగా అయోధ్య మసీదు



అయోధ్యకు 25 కి.మీ.ల దూరంలోని ధన్నీపుర్‌లో దేశంలోనే అతిపెద్ద మసీదును నిర్మించనున్నారు. తాజ్‌మహల్ కంటే అందంగా ఉండేలా ఈ మసీదును (%ూాఎశీనష్ట్రఖ ఎశీంనబవ%) సిద్ధం చేయనున్నట్లు మహమ్మద్ బిన్ అబ్దుల్లా మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ముంబయికి చెందిన భాజపా నేత హాజీ అరాఫత్ షేక్ తెలిపారు. 2024లో నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మసీదుకు మక్కాలోని కాబాలో ప్రార్థనలు చేసే ఇమామ్ సహా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తామన్నారు. యూపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మసీదు నిర్మాణం జరగనుంది. 21 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు ఉండే ప్రపంచంలోనే అతిపెద్ద ఖురాన్‌ను మసీదులో ప్రదర్శనకు ఉంచనున్నట్లు అరాఫత్ షేక్ తెలిపారు. 9 వేలమంది మహిళలు, పురుషులు ఒకేసారి ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా నిర్మిస్తామన్నారు.

## భారతదేశంలో కొన్ని దేవాలయాల్లో

# స్త్రీలకు ప్రవేశం నిషేధం.. ఏఏ ఆలయాలంటే..



హిందూ సనాతన ధర్మంలో ప్రకృతి పురుషుడు సమానమే.. ప్రకృతి ని స్త్రీగా భావిస్తారు. దైవంగా కొలుస్తారు. అంతేకాదు దేవుడి ముందు పేద ధనిక, స్త్రీ పురుషులనే బేధం లేదని అందరూ సమానమని విశ్వాసం. అదే సమయంలో పూజ విషయంలో కొన్ని నియమ నిబంధనలు ఆచారాలున్నాయి. ముఖ్యంగా స్త్రీలు రుతుక్రమం సమయంలో పూజ చేకూడదని.. ఆలయాలకు వెళ్లరాదని నియమము ఒకటి. మిగిలిన రోజుల్లో దేవాలయాలకు పురుషులతో సమానంగా స్త్రీలు వెళ్లి పూజాదికార్యక్రమాలను నిర్వహిస్తారు. అయితే మన దేశంలో కొన్ని దేవాలయాల్లో స్త్రీలకు ప్రవేశం నిషిద్ధం. ముఖ్యంగా రుతుక్రమం వచ్చే వయసులో కొన్ని ఆలయాలకు వెళ్ళడానికి అనుమతి లేదు. కేరళలోని అయ్యప్ప ఆలయం మాత్రమే కాదు దేశంలో మహిళలకు ప్రవేశం లేని అనేక దేవాలయాలు ఉన్నాయి. అలాంటి కొన్ని దేవాలయాల గురించి ఈ రోజు తెలుసుకుందాం. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉన్న ప్రసిద్ధ విష్ణు దేవాలయం పద్మనాభస్వామి ఆలయం. మన దేశంలో ప్రధాన వైష్ణవ దేవాలయాల్లో ఒకటి. ఈ ఆలయం తిరువనంతపురంలోని ప్రధాన పర్యాటక ప్రదేశాల్లో ప్రసిద్ధి. ఈ ఆలయం శ్రీ విష్ణువు భక్తులకు ప్రధాన పూజా స్థలం. ఈ ప్రదేశంలో విష్ణువు విగ్రహం మొదట వెలుగుకి రాగా.. ఆ స్థలంలో పద్మనాభ ఆలయం నిర్మాణం జరిగిందని నమ్ముతారు. ఈ ఆలయంలోకి మహిళలు ప్రవేశించడం నిషేధం. ఈ ఆఆలయం ప్రపంచంలోనే అత్యంత ధనిక దేవాలయం కూడా. శబరిమల శ్రీ అయ్యప్ప దేవాలయం కేరళలోని అత్యంత పురాతనమైన ప్రసిద్ధ దేవాలయాలలో ఒకటి. అయ్యప్ప ఆలయానికి దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఆలయంలోకి 10 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళల ప్రవేశం నిషేధం. రాజస్థాన్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుష్కర్ లోని బ్రహ్మదేవునికి ఆలయం ఉంది. ఈ ఆలయం ప్రఖ్యాతిగాంచింది. అయితే ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న కార్తికేయ ఆలయం కూడా చూడదగ్గది. ఈ ఆలయంలోకి మహిళల ప్రవేశం కూడా నిషేధం. ఈ ఆలయం ఛత్తీస్‌గఢ్‌లోని చాలా ప్రసిద్ధ దేవాలయం. ఈ ఆలయంలో ప్రత్యేకమైన సంప్రదాయం ఉంది. ఈ సంప్రదాయం ప్రకారం ఈ ఆలయంలో మహిళలకు ప్రవేశం నిషేధం. అయితే అమ్మవారిని ఆలయం బయటి నుండి సందర్శించవచ్చు. 400 సంవత్సరాల పురాతనమైన ఈ ఆలయంలో పురుషులకు మాత్రమే లోపలికి దర్శనం. శని శింగణాపూర్ దేవాలయం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో ఉంది. ఇక్కడ కూడా మహిళలు లోపలికి వెళ్లి దర్శనం చేసుకోకూడదు. బయటి నుంచే దర్శనం చేసుకోవాలనే నిబంధన ఉంది. అయితే కొంతమంది మహిళలు ఈ సంప్రదాయాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించి అనుమతి ఇవ్వమని ర్యాలీ కూడా చేపట్టారు.

## అమెరికా ఆరోపణలపై భారత్ సీరియస్..!

# విచారణ కోసం కమిటీ ఏర్పాటు..!



అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్

ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ కథనాన్ని ప్రచురించింది. ఇందులో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే భారత్ స్పందించింది. తాజాగా ఈ వ్యవహారంపై విచారణ కమిటీని వేశారు. అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం అవస రమైన చర్యలు తీసుకుంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతి నిధి అరిందమ్ బాగ్చి తెలిపార

ు. భారత్-అమెరికా భద్రతా సహకా రంపై చర్చ సందర్భంగా వ్యవస్థీకృత నేరస్థులు, గన్ రన్నర్స్, ఉగ్రవాదులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్ తనవంతుగా అమెరికా పక్షం నుంచి సమాచారాన్ని సేకరించింది, దాన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు.ఎందుకంటే మన జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూను హతమార్చేందుకు పన్నిన కుట్రను అమెరికా భగ్నం చేసిందని బ్రిటిషన్ దినపత్రిక కథనంలో పేర్కొంది. ఈ కుట్రలో భారతదేశం ప్రమేయం ఉందని అమెరికా ఆరోపించడంతో పాటు భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. అయితే, హత్య ఘటన ఎప్పుడు జరిగిందో మాత్రం పేర్కొనలేదు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిపై న్యూయార్క్ జిల్లా కోర్టులో సీల్డ్ కేసు దాఖలు చేయగా.. ఆ కవరు తెరిచిన తర్వాతే నిందితుడు ఎవరో తేలనుంది.

# ఇంగ్లండ్‌తో తలపడే భారత్-'ఏ' జట్టు ప్రకటన.. కెప్టెన్ అతడే!

ఇంగ్లండ్‌తో టీమిండియా టెస్టు సిరీస్‌కు ముందు.. వామప్ మ్యాచ్‌ల కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి భారత్-'ఏ' జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ లయన్స్‌తో తలపడేందుకు 13 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసినట్లు తెలిపింది. మెన్స్ సెలక్షన్ కమిటీ సెలక్ట్ చేసిన ఈ టీమ్‌కు బెంగాల్ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను బీసీసీఐ శనివారం వెల్లడించింది. ఇంగ్లండ్ లయన్స్‌తో భారత్-'ఏ' జట్టు మొత్తం రెండు వామప్ మ్యాచ్‌లు ఆడుతుందని తెలిపింది.

అదే విధంగా... జనవరి 12- 20 మధ్య ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉంటే.. జనవరి 25 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. అంతకంటే ముందు.. ఇంగ్లండ్ లయన్స్ భారత్-'ఏ' జట్టుతో ఈ మేరకు వామప్ మ్యాచ్‌లు ఆడనుంది. ఇంగ్లండ్ లయన్స్‌తో తలపడే భారత్-'ఏ' జట్టు అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ప్రదోష్ రంజన్ పాల్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, పుల్కిత్



నారంగ్, నవదీప్ సైనీ, తుషార్ దేశ్‌పాండే, విద్వత్ కావేరప్ప, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), ఆకాశ్ దీప్. ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా- 'ఏ' జట్టు వామప్ మ్యాచ్‌ల షెడ్యూల్

1. జనవరి 12-13: నరేంద్ర మోదీ స్టేడియం (గ్రౌండ్- బి, అహ్మదాబాద్(రెండు రోజుల మ్యాచ్)
2. జనవరి 17-20: నరేంద్ర మోదీ స్టేడియం, అహ్మదాబాద్(నాలుగు రోజుల మ్యాచ్).

# ఏ భారత ఫాస్ట్ బౌలర్ బ్రేక్ చేయలేని రికార్డ్ ఇదే

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కపిల్ దేవ్ తన కెరీర్‌లో భారీ రికార్డులు సృష్టించాడు. ఇప్పటి వరకు ఎవరూ బద్దలు కొట్టలేని కొన్ని రికార్డులు కూడా ఈ భారత దిగ్గజం ఖాతాలో ఉన్నాయి.

కపిల్ దేవ్ ఈరోజు (6 జనవరి 2024) తన 65వ పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఏ భారతీయుడు కూడా బద్దలు కొట్టలేకపోయిన కొన్ని రికార్డుల గురించి ఇప్పుడు చూద్దాం.. ముఖ్యంగా బౌలింగ్‌లో కపిల్ పేరిట ఓ ప్రత్యేక రికార్డు ఉంది.. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్ కపిల్ దేవ్. అతని ఈ రికార్డును ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. కపిల్ దేవ్ 356 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 687 వికెట్లు తీశాడు. ఇక 24 సార్లు ఐదు వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ రెండుసార్లు 10 వికెట్ల చొప్పున పడగొట్టాడు. భారత ఫాస్ట్ బౌలర్ల జాబితాలో జహీర్ ఖాన్ రెండో స్థానంలో ఉన్నాడు. జహీర్ 303 మ్యాచుల్లో 597 వికెట్లు తీశాడు. ఈ వ్యవధిలో 12 సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనత సాధించాడు. భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు జావగల్ శ్రీనాథ్ మూడో స్థానంలో ఉన్నాడు. ఫాస్ట్ బౌలర్‌గా 296 మ్యాచుల్లో 551 వికెట్లు తీశాడు. మహ్మద్ షమీ కూడా తన కెరీర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను నాలుగో స్థానంలో ఉన్నాడు. షమీ 245 మ్యాచ్‌లు ఆడి 448 వికెట్లు తీశాడు.



కపిల్ దేవ్ పుట్టినరోజున విష్ చేస్తూ బీసీసీఐ ట్వీట్..

1983లో కపిల్ దేవ్ సారథ్యంలో టీమిండియా ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకోవడం గమనార్హం. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ కపిల్ అద్భుతంగా రాణించాడు. 131 టెస్టుల్లో 5248 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 8 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలు సాధించాడు. కపిల్ 225 వన్డేల్లో 3783 పరుగులు చేశాడు. అతను ఈ ఫార్మాట్‌లో 1 సెంచరీ, 14 హాఫ్ సెంచరీలు చేశాడు. కపిల్ వన్డేల్లో అత్యుత్తమ స్కోరు 175 పరుగులు. దేశవాళీ మ్యాచ్‌ల్లో కపిల్ దేవ్ రికార్డు కూడా బాగానే ఉంది. 310 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో 335 వికెట్లు తీశాడు. దీంతో పాటు 5481 పరుగులు కూడా చేశారు.

# అద్భుతమైన ఫీల్డర్లు.. కోహ్లి, రోహిత్‌లను

## ఆడించాలి: టీమిండియా దిగ్గజం

టీమిండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి అంతర్జాతీయ టీ20లలో పునరాగమనం చేయాలని భారత క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ ఆకాంక్షించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వీరిద్దరు సూపర్ ఫామ్‌లో ఉన్నారని.. టీ20 ప్రపంచకప్ నాటికి జట్టుతో చేరితే ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లి గత ఏడాదిన్నర కాలంగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాడన్న గావస్కర్.. వన్డే వరల్డ్‌ప్-2023లో అద్భుత ప్రదర్శనతో వింటేజ్ కోహ్లిని గుర్తుకుతెచ్చాడన్నాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ ఈవిధంగానే రాణించగల సత్తా అతడికి ఉందని అభిప్రాయపడ్డాడు. కాగా జూన్ 4 నుంచి అమెరికా- వెస్టిండీస్ వేదికగా వరల్డ్‌కప్-2024 ఆరంభం కానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా టీమిండియా జూన్ 5న తమ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడనుంది. మరోవైపు.. ఈ మెగా టోర్నీకి ముందు భారత్‌కు ఇంకా కేవలం మూడు టీ20లు మాత్రమే మిగిలి ఉన్నాయి. స్వదేశంలో జనవరి 11 నుంచి అఫ్గనిస్తాన్‌తో ఇందుకు సంబంధించిన సిరీస్ ఆరంభం కానుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ సిరీస్‌తో తిరిగి టీమిండియా తరఫున టీ20లలో ఎంట్రీ ఇస్తేనే.. వరల్డ్‌కప్ ఆడే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. గాయాల కారణంగా హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ జట్టుకు దూరంగా ఉన్నారు కాబట్టి విరాహిత్ ద్వయం పునరాగమనం పక్కా అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సునిల్ గావస్కర్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ.. కోహ్లి, రోహిత్‌లకు అంతర్జాతీయ టీ20లలో ఇంకా భవిష్యత్తు మిగిలే ఉందన్నాడు. ఈ మేరకు.. "గత ఏడాదిన్నర కాలంగా విరాట్ కోహ్లి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో అద్భుతంగా



ఆడిన తీరును అందరం చూశాం. కాబట్టి పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడికి భవిష్యత్తు ఉందా? లేదా అన్న అంశం మీద చర్చ అనవసరం. కోహ్లితో పాటు రోహిత్ శర్మ కూడా ఫామ్‌లోనే ఉన్నాడు. ఇప్పటికీ వీరిద్దరు అత్యద్భుతమైన ఫీల్డర్లుగా కొనసాగుతున్నారు. చాలా మంది 35-36 ఏళ్లు వచ్చేసరికి స్లో అయిపోతారు. వీళ్లిద్దరు మాత్రం ఇందుకు మినహాయింపు. ఫీల్డ్‌లో పాదరసంలా కదులుతూ క్యాచ్‌లు అందుకోవడం చూస్తూనే ఉన్నాం" అంటూ స్టార్ స్పోర్ట్స్ షోలో రోహిత్, కోహ్లిల ఆట తీరును ప్రశంసించాడు.

అయితే, కేవలం ఫీల్డింగ్‌లో చురుగ్గా ఉన్నారన్న ఒకే ఒక్క కారణం వల్ల కాకుండా సీనియారిటి, బ్యాటింగ్ నైపుణ్యాల ఆధారంగా వారిని ప్రపంచకప్ జట్టుకు ఎంపిక చేస్తే బాగుంటుందని గావస్కర్ ఈ సందర్భంగా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. కాగా వరల్డ్‌కప్ కంటే ముందు టీమిండియాతో పాటు పలువురు విదేశీ ఆటగాళ్లకు ఐపీఎల్- 2024 ద్వారా కావాల్సినంత ప్రాక్టీస్ దొరకనుంది.

# నేనున్నాను.. సెంచరీ చేశాను..! సెలక్టర్లకు

## స్ట్రాంగ్ మెసేజ్ పంపిన పుజారా

టీమిండియా డిపెండబుల్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా కొంతకాలంగా పేలవఫామ్ కారణంగా దక్షిణాఫ్రికా పర్యటనలో జాతీయ జట్టులో చోటు కోల్పోయినా దేశవాళీలో మాత్రం అదరగొడుతున్నాడు.

రంజీ ట్రోఫీ - 2023లో భాగంగా జార?ండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పుజారా శతకంతో కదం తొక్కాడు. 162 బంతుల్లో సెంచరీ చేసిన పుజారా.. త్వరలో ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరుగబోయే ఐదు టెస్టుల సిరీస్‌లో తనకు చోటు కల్పించాల్సిందే అని జాతీయ సెలక్టర్లకు స్ట్రాంగ్ మెసేజ్ పంపకనే పంపాడు. సౌరాష్ట్ర - జార?ండ్ మధ్య రాజ్‌కోట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పుజారా.. శతకం చేయడంతో సౌరాష్ట్ర భారీ స్కోరు దిశగా సాగుతోంది. రెండో రోజు టీ విరామ సమయానికి సౌరాష్ట్ర.. నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి 338 పరుగులు చేసింది. అంతకుముందు జార?ండ్.. తొలి ఇన్నింగ్స్‌లో 142 పరుగులకే ఆలౌట్ అయింది. రెండేండ్లుగా పుజారా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. 2021-22 దక్షిణాఫ్రికా పర్యటన నుంచి పుజారా.. జాతీయ జట్టులో తనదైన మార్కును చూపలేదు. ఇంగ్లండ్‌లో జరిగే కౌంటీ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లో తనదైన ఫామ్ చూపిన పుజారా.. స్వదేశంలో మాత్రం విఫలమయ్యాడు. దీంతో సెలక్టర్లు.. శ్రీలంకతో 2022లో జరిగిన టెస్టు సిరీస్‌లో అతడిని



పక్కనబెట్టారు. పుజారాతో పాటు రహానే కూడా జట్టులో చోటు కోల్పోయాడు. కానీ గతేడాది వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈ ఇద్దరిలో పుజారా విఫలమవగా రహానే ఫర్వాలేదనిపించాడు.దీనికి తోడు టీమ్ మేనేజ్‌మెంట్ కూడా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ వంటి యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తుండటంతో రహానే, పుజారాలు దక్షిణాఫ్రికా పర్యటనలో మొండిచేయి చూపారు. కానీ దక్షిణాఫ్రికా టూర్‌లో ఈ ముగ్గురూ విఫలమయ్యారు. పుజారా గనక ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే అతడు ఇంగ్లండ్‌తో టెస్టులకు రీఎంట్రీ ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# కెరీర్‌లోనే కాదు.. రాజకీయాల్లోనూ రాయుడు సంచలన నిర్ణయాలే

అంబటి రాయుడు.. భారత క్రికెట్ అభిమానులకు పరిచయం అక్కర్లేని పేరిది. తనదైన ఆటతో అందర్నీ ఆకట్టుకునే ఈ క్రికెటర్ మన తెలుగువాడే. అతని స్వస్థలం గుంటూరు జిల్లాలోని పొన్నూరు మండలం వెల్లలూరు. తండ్రి ప్రోత్సాహంతో క్రికెట్‌లోకి చిన్న తనంలోనే అడుగుపెట్టిన రాయుడు.. తొలి నాళ్ళలోనే తన ఆటతీరుతో అందరిని ఆకట్టుకున్నాడు. ఇంకా చెప్పాలంటే ఆ సమయంలోనే అతడిని అందరూ మరో సచిన్ అని పిలిచేవారట. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.. అతడు ఎంతటి ప్రతిభావంతుడో. అలాంటి రాయుడిలో కొందరికి నచ్చనిది ఒకటుంది.. అదే అతడి దూకుడు నైజం. ఈ కారణంగానే ఎన్నో అవకాశాలను చేజేతులా పోగొట్టుకున్నాడు.

శివలాల్ యాదవ్ కుమారుడడితో గొడవ రాయుడిగా ముక్కు సూటి మనిషి అనేది ఎంత వాస్తవమో.. భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేడు అనేది అంతే నిజం. కెరీర్ తొలి రోజుల్లో రంజీ క్రికెట్ ఆడే సమయంలో భారత మాజీ క్రికెటర్, అప్పటి మాజీ బీసీసీఐ అధ్యక్షుడు శివలాల్ యాదవ్ కుమారుడు అర్జున్ యాదవ్‌తో కయ్యానికి కాలుదువ్వాడు. ఈ ఘటన అప్పట్లో ఓ సంచలనం. వీరిద్దరూ భౌతికంగా కొట్టుకున్నట్లు అప్పట్లో పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి. ఆ గొడవతో రాయుడి కెరీర్ డేంజర్ జోన్‌లో పడింది. శివలాల్ యాదవ్ బీసీసీఐ అధ్యక్షుడు అవ్వడంతో అతని వర్గం నుంచి రాయుడికి సమస్యలు ఎదురయ్యాయి.

ఐసీఎల్‌లో చేరిక.. బీసీసీఐ నిషేధం

శివలాల్ యాదవ్ నుంచి సమస్యలు ఎదురవ్వడంతో రాయుడు 21 ఏళ్లకే బీసీసీఐకి రెబెల్‌గా మారాడు. బీసీసీఐకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియన్ క్రికెట్ లీగ్(ఐసీఎల్)లో చేరి నిషేధం ఎదుర్కొన్నాడు. ఆ తరువాత 2009లో రాయుడు సహా ఐసీఎల్‌లో ఆడిన 79 మంది భారత క్రికెటర్లకు బీసీసీఐ క్షమాభిక్ష పెట్టడంతో.. రాయుడు మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోకి వచ్చాడు.

ముంబై ఇండియన్స్

నిషేధం అనంతరం ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ చెంతకు చేరిన రాయుడు.. ఆ జట్టు ఐపీఎల్ టైటిళ్లు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతనికి తొలిసారి 2013లో భారత జట్టుకు ఆడే అవకాశం వచ్చింది. అయితే, ఆ అవకాశాలను రాయుడు సద్వినియోగ పరుచుకోలేదు. అడపాదడపా రాణించినా సెలెక్టర్లు అతన్ని పట్టించుకునేవారు కాదు. ఆ సమయంలో భారత జట్టులో కీలక ఆటగాళ్లందరూ తప్పుకోవడంతో బీసీసీఐ.. బౌలింగ్ ఆల్‌రౌండర్ కోసం వెతకటం మొదలుపెట్టింది. అప్పుడే విజయ్ శంకర్ వారి కళ్లలో పడ్డాడు. ఒకవైపు రాయుడు విఫలమవుతుండటం.. మరోవైపు విజయ శంకర్ మంచి ఆల్‌రౌండర్ కనబడటంతో మేనేజ్‌మెంట్ అతన్ని ఎంపిక చేసింది.దీంతో రాయుడికి 2015 వన్డే ప్రపంచకప్ తుది జట్టులో చోటు దక్కలేదు.

3D ట్వీట్ చిచ్చు



వన్డే ప్రపంచకప్ తుది జట్టులో చోటు దక్కలేదన్న బాధతో రాయుడు.. విజయ్ శంకర్ ని ఉద్దేశిస్తూ త్రీడీ ప్లేయర్ అంటూ అవమానపరిచేలా కామెంట్ చేశాడు. 'త్రీడీ గ్లాస్ ఆర్డర్ చేశా. ప్రపంచకప్‌ను వాటితోనే చూస్తా..'అంటూ అతన్ని సెలెక్ట్ చేసిన బీసీసీఐ సెలెక్షన్ ప్యానల్ పైనా సెటైర్లు పేల్చాడు. ఇది బీసీసీఐకి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. ఈ కారణంగా 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో స్టాండ్ బై ప్లేయర్‌గా ఉన్న రాయుడిని అవకాశమొచ్చినా పక్కనపెట్టింది. ఆ కోపంతో అంతర్జాతీయ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన అతను.. ఐపీఎల్‌కే ఆడుతున్నాడు. ఇలా ఒకటి.. రెండు అని కాదు.. అతని క్రికెట్ ప్రయాణంలో ఎన్నో గొడవలు. 2012 ఐపీఎల్ సమయంలో భారత బౌలర్ హర్షల్ పటేల్‌ను దూషించటం.. 2014లో ఇండియా-ఏ తరుపున ఆడుతున్న సమయంలో అంపైర్లతో గొడవ.. ఐపీఎల్ ప్రయాణంలో తన సహచర ఆటగాళ్ళైన హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్ వంటి దిగ్గజ ఆటగాళ్లతో గొడవ పడిన సందర్భాలూ.. దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సౌరాష్ట్ర ఆటగాడు షెల్డన్ జాక్సన్ పైకి దూసుకెళ్ళటం ఇలా ఎన్నో ఉన్నాయి. అందునా ఉప్పల్ స్టేడియం బయట రాయుడు.. ఓ వృద్ధుడితో గొడవపడిన ఘటన మరో కథ.

# ఇంగ్లండ్ లయన్స్‌తో సిరీస్ .. భారత 'ఏ'

## జట్టు సారథిగా బెంగాల్ ఓపెనర్

స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్ తో జరుగబోయే సిరీస్‌కు శనివారం బీసీసీఐ 'ఏ' జట్టును ప్రకటించింది. బెంగాల్ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ ను సారథిగా 13 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది.

ఐపీఎల్‌లో రాణించిన సాయి సుదర్శన్, తుషార్ దేశ్‌పాండే, ఆకాశ్ దీప్, రజత్ పటిదార్‌లు స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నారు. భారత ఏ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో జనవరి 12న వామప్ మ్యాచ్ ఆడనుంది. అనంతరం జనవరి 17న అహ్మదాబాద్ స్టేడియంలో నాలుగు రోజుల మ్యాచ్ జరుగనుంది. భారత ఏ జట్టు స్క్వాడ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ప్రదోశ్ రంజన్ పౌల్, కేఎస్ భరత్(వికెట్ కీపర్), మనవ్ సుథార్,



పుల్కిత్ నరంగ్, నవ్‌దీప్ సైనీ, తుషార్ దేశ్‌పాండే, విద్వత్ కవెరప్ప, ధ్రువ్ జురెల్, అకాశ్ దీప్.

# ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు..

## చెక్కు చెదరని రికార్డు నెలకొల్పిన వార్నర్

ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఓపెనర్‌గా డేవిడ్ వార్నర్ ప్రస్థానం ముగిసింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో ఆఖరి టెస్టు ఆడేసిన వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే.. ఆడినన్ని రోజులు ఈ స్టార్ బ్యాటర్ బౌలర్లపై తిరుగులేని ఆధిపత్యం చెలాయించాడు. కెరీర్ ఆసాంతం దంచికొట్టడమే పనిగా పెట్టుకున్న డేవిడ్ భాయ్ అన్ని ఫార్మాట్లలో చెక్కు చెదరని రికార్డు సొంతం చేసుకున్నాడు.

టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన ఓపెనర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డను వార్నర్ బద్దలు కొట్టాడు. వార్నర్ 49 సెంచరీలతో



అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

శతక వీరులు వీళ్లే

ఫార్మాట్ ఏదైనా జట్టు విజయంలో ఓపెనర్ల పాత్ర చాలా కీలకం. అందుకనే ఓపెనర్లు ఆది నుంచి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ శుభారంభాలు ఇస్తుంటారు. ప్రపంచ క్రికెట్‌లో అలాంటి విధ్వంసక ఓపెనర్లు చాలామందే ఉన్నారు. ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు నమోదు చేసిన వాళ్లు ఎవరంటే..? సచిన్, క్రిస్ గేల్, సనత్ జయసూర్య, రోహిత్ శర్మ, మాథ్యూ హేడెన్‌లు.

1. వార్నర్ - 451 ఇన్నింగ్స్‌ల్లో - 48 సెంచరీలు
2. సచిన్ టెండూల్కర్ - 342 ఇన్నింగ్స్‌ల్లో- 45 సెంచరీలు
3. క్రిస్ గేల్ - 506 ఇన్నింగ్స్‌ల్లో - 42 శతకాలు
4. సనత్ జయసూర్య - 563 ఇన్నింగ్స్‌ల్లో - 41 సెంచరీలు
5. రోహిత్ శర్మ - 331 ఇన్నింగ్స్‌ల్లో - 40 సెంచరీలు
6. మాథ్యూ హేడెన్ - 340 ఇన్నింగ్స్‌ల్లో - 40 సెంచరీలు

# జాతీయ పోటీల్లో గోల్డ్ మెడల్

## ప్యారిస్ ఒలింపిక్స్‌పై గురిపెట్టిన దీప

భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ ప్రతిష్ఠాత్మక సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ నేషనల్ చాంపియన్‌షిప్స్ పోటీల్లో సత్తా చాటింది. అన్ని అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఎనిమిదేండ్ల విరామం తర్వాత ఈ పోటీల్లో బరిలోకి దిగిన దీప ఆల్‌రౌండ్ ప్రదర్శనతో స్వర్ణ పతకంతో మెరవడం విశేషం. ఈ విజయం స్ఫూర్తితో దీప ప్యారిస్ ఒలింపిక్స్ పై గురి పెట్టింది.

'చాలా సంతోషంగా ఉంది. ఎనిమిదేండ్ల తర్వాత నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో పాల్గొన్నా. ఆల్‌రౌండ్ టైటిల్ గెలవడం ఎంతో తృప్తినిచ్చింది. ఇప్పుడు నా దృష్టంతా వరల్డ్ కప్ సిరీస్, ఆసియా చాంపియన్‌షిప్స్ మీదనే ఉంది' అని దీప వెల్లడించింది. వ్యక్తిగత



విభాగంలో 49.55 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా.. స్వస్తిక గంగూలీ 45.30 పాయింట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఇక పోల్‌వాల్ట్‌లో ప్రణతి నాయక్ బంగారు పతకంతో మెరిసింది.

బ్రెజిల్‌లో 2016లో జరిగిన ఒలింపిక్స్‌లో దీపా కర్మాకర్ అదరగొట్టింది. ఫైనల్లో నాలుగో స్థానంలో నిలిచి భారతదేశం గర్వించేలా చేసింది. అయితే.. 2018లో వరల్డ్ కప్ సిరీస్ ముందు మోకాలి గాయంతో బాధపడిన ఆమె సర్జరీ చేయించుకుంది. నిషేధిత డ్రగ్ తీసుకుందనే కారణంతో 19వ ఆసియా గేమ్స్ పోటీలకు మందు దీపపై నిషేధం విధించారు. అన్ని ట్రయల్స్‌లో టాప్‌లో వచ్చినా ఆమెను పక్కన పెట్టేశారు. దాంతో, జాతీయ చాంపియన్‌షిప్‌ను దీప సీరియస్‌గా తీసుకుంది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో టైటిల్ కొల్లగొట్టడమే లక్ష్యంగా సాధన చేస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**